

# గురుకులాల్లో వసతుల కల్పనే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

2వ పేజీలో..

**మోత్కూర్ మార్చి 28 ప్రభాతవార్త;**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక

నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 29, మార్చి 2026 | 16 పేజీలు



# అక్రమాలకు అడ్డుకట్ట

## గ్యాస్ బుకింగ్ మరింత పటిష్టం

- ఈ కేవైసీకి ఈ నెల 31 తుది గడువు
- క్యూ కడుతున్న వినియోగదారులు
- గృహ వినియోగదారులకు నిబంధనలు వర్తింపు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** గ్యాస్ బుకింగ్ చేసుకునే విధానంలో నూతన ప్రక్రియకు కేంద్ర ప్రభుత్వం తెరలేపింది. గ్యాస్ కొరత కారణంగా అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కేవైసీ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటికే యుద్ధం కారణంగా గ్యాస్ అందని పరిస్థితి నెలకొంది. గ్యాస్ గోడౌన్స్ వద్ద వినియోగదారులు బారులు తీరుతున్నారు. ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడింది. ప్రభుత్వం మాత్రం గ్యాస్ కొరత లేదంటున్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఇంతకుముందు గ్రామాల్లో డోర్ డెలివరీ చేయగా ప్రస్తుతము వినియోగ దారులు గ్యాస్ గోడౌన్స్ వద్దకు వచ్చి గ్యాస్ తీసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గ్యాస్ సిలిండర్ పొందాలంటే బుకింగ్ నిమిత్తం గృహ వినియోగదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది.

ఇంతకుముందు ఈ కేవైసీ గ్యాస్ రాయితీ పొందేందుకు మాత్రమే చేయించుకోగా ప్రస్తుతము గ్యాస్ బుకింగ్ చేయించుకోవాలన్న ఈ కేవైసీ చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈనెల 31 లోపు ఈ కేవైసీ చేయించుకోవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వము గడువు ఈనెల 31 గా విధిస్తూ పేర్కొంది. దీంతో గ్యాస్ కార్యాలయాల వద్ద గృహ వినియోగదారులు ఈ కేవైసీ చేయించుకునేందుకు క్యూ కడుతున్నారు. మీసేవ కేంద్రాలతో పాటు గ్యాస్ ఏజెన్సీలలో కూడా ఈ కేవైసీ చేయించుకునేందుకు వినియోగదారులు వెళ్తున్నారు. ఈ కేవైసీ చేయించుకోని వారు మాత్రమే ప్రస్తుతము చేయించుకోవాలి. గృహ వినియోగదారులకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది.

2 లో..





2 లో..

# యాసంగి 2025 రైతు భరోసా జమ

**జిల్లాలో 2.33 లక్షల రైతులకు రూ.116.21 కోట్లు..**

**మండలాల వారీగా ప్రతి రైతుకు 6 వేల చొప్పున నిధుల పంపిణీ పూర్తి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త
యాసంగి2025 సీజన్‌లో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద జిల్లాలో నిధుల జమ ప్రక్రియ కొనసాగుతుంది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ (డీబీటీ) విధానం ద్వారా మొత్తం 2,33,964 మంది రైతుల ఖాతాల్లో రూ.116,21,64,917 నేరుగా జమ చేయడం జరిగింది. సాగు ఖర్చులకు ముందస్తు సాయం అందించడంలో ఈ పథకం కీలకంగా మారింది. మండలాల వారీగా గణాంకాలను పరిశీలిస్తే, రైతుల సంఖ్యతో పాటు నిధుల పరంగా కూడా కొన్ని మండలాలు ముందంజలో నిలిచాయి. ముఖ్యంగా వలిగొండ మండలం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచి, 23,635 మంది రైతులకు రూ.12,04,16,198 జమ అయ్యాయి. దీనితో ఆ మండలం రైతు భరోసా లబ్ధిలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఇక నారాయణపూర్ మండలంలో 17,209 మంది రైతులకు



# విద్యుత్తు పొదుపు చేస్తేనే.. గృహజ్యోతి !!

**200 యూనిట్లు దాటితే విద్యుత్తు బిల్లు చెల్లించాల్సిందే**

**చిట్యాల రూరల్, మార్చి 29, ప్రభాతవార్త :** పేదలకు ఉచితంగా విద్యుత్తు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఒక్కో ఇంటికి నెలకు 200 యూనిట్ల విద్యుత్తును అందిస్తోంది. నల్లగొండ జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు

2 లో..

# యాదగిరిగుట్ట దేవస్థానం డీఈఓ బదిలీపై గుసగుసలు..

- ప్రిన్సిపల్ సెక్రటరీ వద్ద ఆగిన బదిలీ ఫైల్..
- యాదాద్రిలో పేరుకు ఇద్దరు డి ఈ వోలు పాలన మాత్రం ఒకరే ..
- బదిలీ ఉత్తర్వులను ఆపేందుకు అధికారుల చుట్టూ రాజకీయ నాయకుల చుట్టూ ప్రదక్షిణాలు ..
- గుట్టలో చర్చనీయాంశంగా మారిన డి ఈ ఓ బదిలీ వ్యవహారం

**యాదగిరిగుట్ట మార్చి 28 (ప్రభాతవార్త):**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో డీఈవో భాస్కర శర్మకు బదిలీ ఉత్తర్వులు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ బదిలీ ఉత్తర్వులు ప్రస్తుతం ప్రిన్సిపల్ సెక్రెటరీ దగ్గర ఉన్నాయని విశ్వసనీయ సమాచారం. అయితే ఈ ఉత్తర్వులను తాపేందుకు చేసే ప్రయత్నాలు భాగంగా రాజకీయ నాయకుల చుట్టూప్రదక్షిణలు చేస్తున్నారని సమాచారం. గతంలో ఒకసారి దాదాపు అన్ని దేవాలయాల లో పనిచేసే 2లో..

## అక్రమాలకు అడ్డుకట్ట

### మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు 1,25,514, దీపం గ్యాస్ కనెక్షన్లు 2,04,024 సాధారణ కనెక్షన్లు 7,26,958 ఉన్నాయి. గ్యాస్ కొరత ఉండటంతో ఇష్టానుసారం బుకింగ్ చేస్తూ కొందరు సిలిండర్లను పక్కదారి పట్టిస్తూ బ్లాక్ లో అమ్ముతున్నట్లు గుర్తించిన అధికారులు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈ కేవైసీ విధానాన్ని ప్రవేశపెట్టారు. పీఎం యువై వినియోగదారులు ఈ ప్రక్రియను సంవత్సరానికి ఒకసారి చేయాలి. అది కూడా ఏడు సిలిండర్లు కొనుగోలు చేసి తర్వాత రాయితీ పొందడానికి మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. గ్రామాల్లో మృతి చెందిన వారి పేరున ఉన్న బుక్స్ పై బుకింగ్ చేస్తున్నారు. అంతేకాకుండా వలస వెళ్లిన వారి పేరుతో ఉన్న కనెక్షన్లపై సిలిండర్లను బుక్ చేస్తున్నారు. ఈ అక్రమాలను అడ్డుకట్ట వేసేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ కేవైసీ విధానం ప్రవేశపెట్టింది.

మొబైల్ యాప్ ద్వారా ఈ ప్రక్రియను ఉచితంగా చేసుకోవచ్చు. మొబైల్ కు ఆధార్ లింకు తప్పనిసరిగా ఉండాలి. ఈ కేవైసీ చేయించుకొని వారు వెంటనే చేయించుకోవాలని సంబంధిత శాఖ అధికారులు అంటున్నారు. లేని పక్షంలో రాయితీ తోపాటు బుకింగ్ చేసుకునే అవకాశం కోల్పోతారని పేర్కొన్నారు.

## యాసంగి 2025 రైతు భరోసా జమ

### మొదటి పేజీ తరువాయి..

రూ.8,61,83,237, రామన్నపేట మండలంలో 16,610 మందికి రూ.8,39,34,816, భువనగిరి మండలంలో 16,968 మందికి రూ.8,25,79,262 జమ కావడం గమనార్హం. ఈ నాలుగు మండలాలు జిల్లాలో అత్యధిక లబ్ధిదారులు కలిగిన మండలాలుగా నిలిచాయి. ఇతర ప్రధాన మండలాల్లో కూడా గణనీయంగా నిధులు జమయ్యాయి. చౌటుప్పల్ మండలంలో 14,489 మంది రైతులకు రూ.7,16,72,378, గుండాల మండలంలో 13,922 మందికి రూ.7,09,97,275, ..ఆత్మకూర్ (ఎం)లో 13,194 మందికి రూ.6,92,91,334, బి.పోచంపల్లిలో 13,615 మందికి రూ.6,60,92,758 జమయ్యాయి. అలాగే తుర్కపల్లి, రాజపేట్, బొమ్మలరామారం, మోటకొండూరు మండలాల్లో కూడా రూ.5 కోట్లకు పైగా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడం ద్వారా ఈ పథకం విస్తృతంగా అమలైనట్లు తెలుస్తోంది. ఇక తక్కువ లబ్ధిదారులు నమోదైన మండలాల విషయానికి వస్తే, మోత్కూర్లో 10,001 మంది రైతులకు రూ.5,32,78,291, అడ్డగూడూరులో 10,152 మందికి రూ.5,34,84,231, యాదగిరిగుట్టలో 10,553 మందికి రూ.5,18,46,127 చొప్పునజమ అయ్యాయి. ఈ మండలాల్లో సాగు భూమి విస్తీర్ణం తక్కువగా ఉండటం లేదా రైతుల సంఖ్య తక్కువగా ఉండటం ఇందుకు కారణంగా భావిస్తున్నారు. జిల్లా స్థాయి గణాంకాలు స్పష్టంగా చెబుతున్నది ఏమిటంటే, రైతుల సంఖ్య ఎక్కువగా ఉన్న మండలాల్లో నిధుల పరిమాణం కూడా అధికంగా ఉంది. రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకు సమానంగా పెట్టుబడి సాయం అందించబడుతున్నందున, లబ్ధిదారుల సంఖ్యే మొత్తాన్ని నిర్ణయించే ప్రధాన ప్రమాణంగా మారింది. డీబీటీ విధానం ద్వారా నిధులు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరిగిందని, అవినీతి, మధ్యవర్తిత్వానికి పూర్తిగా చెక్ పడిందని అధికారులు వెల్లడించారు. మొత్తంగా చూస్తే, యాసంగి2025 సీజన్లో రైతు భరోసా పథకం జిల్లాలో విస్తృతంగా అమలై, లక్షలాది రైతులకు నేరుగా లబ్ది చేకూర్చింది. రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

## విద్యుత్తు పొదుపు చేస్తేనే.. గృహజ్యోతి !!

### మొదటి పేజీ తరువాయి..

పెరుగుతుండడంతో ఉక్కపోత మొదలైంది. ఉపశమనం కోసం ప్రజలు ఏసీలు, కూలర్ల వాడకం ప్రారంభించారు. విద్యుత్తును పొదుపుగా కాకుండా ఇష్టానుసారంగా వాడితే బిల్లు ఎక్కువగా వస్తుంది. అయితే 200లకు ఒక్క యూనిట్ ఎక్కువ వినియోగించినా మొత్తం విద్యుత్తు బిల్లును చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే వేసవి పూర్తయ్యే వరకు విద్యుత్తును పొదుపుగా వాడాల్సిన అవసరం ఉందని విద్యుత్ వినియోగదారులకు చిట్యాల మండల ఏఈ రవీందర్ రెడ్డి సూచిస్తున్నారు. చిట్యాల మండలంలో మొత్తం 7 విద్యుత్తు ఉపకేంద్రాలు ఉండగా, 15,346 గృహ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. అందులో 10,407 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారు. మార్చి నెలలో గృహజ్యోతి కింద రూ 28.75 లక్షల రాయితీ అందినట్లు అధికారులు తెలిపారు. నాణ్యమైన పరికరాలు వాడితేనే మేలు.. !! పాతకాలం నాటి బల్బులు, ఫ్లోరోసెంట్ ట్యూబ్లైట్లకు బదులుగా ఎల్ఈడీ బల్బులు వాడాలని సూచించారు. అవసరం లేనప్పుడు లైట్లు, ఫ్యాన్లు, టీవీలు, కంప్యూటర్లు ఆపేయాలని చెప్పారు. ఫోన్ చార్జింగ్ పూర్తయ్యాక చార్జర్ను ప్లగ్ నుంచి తొలగించాలని సూచించారు. !! నాసిరకం విద్యుత్తు పరికరాలు వాడొద్దు. ఏసీలను వాడకానికి ముందు సర్వీస్ చేయించుకోవాలని, 24 నుంచి 25 డిగ్రీల మధ్య నడపాలని తెలిపారు. ఇన్వర్టర్ ఏసీలు విద్యుత్తు ఆదా చేయడంలో సహాయపడతాయని చెప్పారు. గది చల్లబడగానే ఆటోమెటిక్ గా నిలిచిపోయే ఏసీలతో విద్యుత్తు ఆదా అవుతుందని తెలిపారు. ఫ్రిజ్ వినియోగంలో అవసరాన్ని బట్టి సెట్టింగ్స్ మార్చుకోవాలని సూచించారు.!! విద్యుత్తు గృహోపకరణాలు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ) రేటింగ్ 1 నుంచి 5 స్టార్లతో విక్రయిస్తున్నారు. అందులో 5 స్టార్ పరికరాలు కొనుగోలు చేయడం ద్వారా విద్యుత్తు వినియోగాన్ని తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. చిట్యాల మండలంలో ఇలా.. !! విద్యుత్తు ఉపకేంద్రాలు : 7!! మొత్తం గృహ విద్యుత్తు కనెక్షన్లు : 15,346!! గృహజ్యోతి పొందుతున్న లబ్ధిదారులు : 10,407 !! గృహజ్యోతి మార్చి నెల రాయితీ : 28.75 లక్షలు

## యాదగిరిగుట్ట దేవస్థానం డీఈఓ బదిలీపై గుసగుసలు..

### మొదటి పేజీ తరువాయి..

కిందిస్థాయి అధికారుల నుంచి నుంచి ఏఈవో స్థాయి వరకు బదిలీలు జరిగాయి. కానీ డీఈఓ స్థాయిలో బదిలీలు ఇంతవరకు జరగలేదని తెలుస్తుంది. ఇదిలా ఉండగా గతంలో జరిగిన బదిలీలలు భాగంగా వేములవాడకు చెందిన ఏఈఓ ఒకరు యాద్రాది దేవస్థానానికి బదిలీపై వచ్చిన వెంటనే డి ఈ ఓ గా ప్రమోషన్ పొంది ఏఈఓ గానే విధులు నిర్వహిస్తు న్నారు. అంటే యాద్రాద్రి దేవస్థానంలో ప్రస్తుతం ఇద్దరు డిఈవోలు ఉన్నారని ఉన్నతాధికారులు చెబుతున్నారు. వేములవాడ నుంచి వచ్చిన ఏఈ వోకు అధికారికంగా డీఈఓ గా ప్రమోషన్ వచ్చిన అది కేవలం పేపర్ కు మాత్రమే పరిమితమైందని ప్రస్తుతం ఉన్న నీవు అన్నారు. ప్రమోషన్ ఇచ్చిన తర్వాత కూడా ఆయనకు పూర్తి స్థాయిలో స్వతంత్ర బాధ్యతలు అధికార పరిధి ఫైళ్లపై నిర్ణయాధికారం ఇవ్వకపోవడం చర్చనీ యాంశంగా మారింది. యాదగిరిగుట్ట దేవస్థానంలో డీఈవో పోస్టులో ఇద్దరికి వేతనాలు పొందుతున్నా గాని పరిపాలన మాత్రం చేసేది ఒక్కరే...అవ్వడం చర్చనీయాం శం.. వేములవాడ దేవస్థానంలో డీఈవో పోస్టు ఖాళీగా ఉన్న యాదగిరిగుట్ట దేవస్థానం నుండి బదిలీ కాకుండా పైరవీలు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతు న్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. యాదగిరిగుట్ట దేవస్థానంలో వివిధ శాఖల వారీగా బదిలీలు జరిగి సంవత్సర కాలం గడుస్తున్న.. డీఈవో క్యాడర్ ఉన్న అధికారి మాత్రం ఇంతవరకు బదిలీ కాకపోవడం గమనార్హం.. వీటి వెనుక ఆంతర్యం అంతరార్థం ఏంటో అర్థం కాలేక పోతుంది. ఇతర దేవస్థానాలతో పోలిస్తే యాదగిరిగుట్ట దేవస్థానంలో పనిచేసే అధికారులకు గాని అర్చకులకు గాని రాజకీయ నాయకుల, ఉన్నతాధికారుల అండదండలు పుష్కలంగా ఉంటాయని మాటలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆలయ కార్యనిర్వహణాధికారి స్పందించి డీఈవో పోస్టు బదిలీపై ఆరా తీస్తారా? లేక గత పాలకుల వలె మౌనం వహిస్తారా అన్న విషయం వేచి చూడాల్సిందే...

## ఒక్కరి మరణం.. ఎనిమిది మందికి జీవనదానం!

**అవయవదానంతో ఎనిమిది ప్రాణాలకు పునర్జన్మ ఇచ్చిన యువకుడు**

**కన్నీళ్ల మధ్య మహోన్నత నిర్ణయం..**

**కొడుకును కోల్పోయి ఎనిమిది మందిని కాపాడిన తల్లిదండ్రులు**

**బ్రెయిన్ డెడ్ అయిన యువకుడు..**

**అవయవదానంతో ఎనిమిది కుటుంబాల్లో వెలుగులు**

**మరణం మధ్య మానవత్వం విజయం**

**గుండాల ,మార్చి 28 ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మాసానిపల్లి గ్రామంలో చోటుచేసుకున్న విషాద ఘటన మధ్య మానవత్వం వెలిగింది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లిన యువకుడు బత్తిని హరీష్ గౌడ్ (24) బ్రెయిన్ డెడ్గా నిర్ధారించబడిన తరువాత, అతని అవయవాలను దానం చేసి ఎనిమిది మందికి కొత్త జీవితం ప్రసాదించిన కుటుంబం ఆదర్శంగా నిలిచింది. హైదరాబాద్ నగరంలోని ఉప్పల్ ప్రాంతంలో నివాసం ఉంటూ మెట్రో షాపింగ్ మాల్లో ఉద్యోగం చేస్తున్న హరీష్ గౌడ్, నాలుగు రోజుల క్రితం జరిగిన బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో వెంటనే సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి క్షీణించడంతో మెరుగైన వైద్యం కోసం మలక్పేటలోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో ఐదు రోజుల పాటు వెంటిలేటర్పై వైద్యులు తీవ్రంగా శ్రమించినప్పటికీ హరీష్ ప్రాణాలను కాపాడలేకపోయారు. వైద్య పరీక్షల అనంతరం అతడిని బ్రెయిన్ డెడ్గా నిర్ధారించారు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు వివరించిన వైద్యులు, జీవన్దాన్ సంస్థ ప్రతినిధులు అవయవదానం ద్వారా ఇతరులకు ప్రాణదానం చేయవచ్చని అవగాహన కల్పించారు. తమ ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయిన బాధలో ఉన్నప్పటికీ, హరీష్ తల్లిదండ్రులు బత్తిని ఎల్లయ్య, మహేశ్వరి దంపతులు గొప్ప మనసుతో అవయవ దానానికి అంగీకరించారు. అనంతరం వైద్య బృందం సమన్వయంతో హరీష్ అవయవాలను సేకరించి, అవసరమైన రోగులకు మార్పిడి చేశారు. అతని హృదయం, కాలేయం, మూత్రపిండాలు, కంటి కార్నియా వంటి అవయవాలు పలువురికి ప్రాణాధారంగా మారినట్లు వైద్యులు తెలిపారు. ఈ అవయవదానం ద్వారా ఎనిమిది మందికి కొత్త జీవితం లభించడం విశేషం. జీవన్దాన్ ద్వారా సమన్వయంతోఅవయవదానం ప్రక్రియను జీవన్దాన్ సంస్థ సమన్వయంతో నిర్వహించారు. అవయవాల పంపిణీ, రోగులకు సమయానికి చేరవేయడం వంటి చర్యలు వేగంగా చేపట్టడంతో ఈ మార్పిడి విజయవంతమైంది. వైద్యులు, ట్రాన్స్ప్లాంట్ బృందం, పోలీసులు కలిసి 'గ్రీన్ కారిడార్' ఏర్పాటుతో అవయవాలను ఇతర ఆసుపత్రులకు తరలించారు. కన్నీరు మున్నీరైన మాసానిపల్లి..హరీష్ మరణవార్త గ్రామానికి చేరడంతో మాసానిపల్లి గ్రామం విషాదంలో మునిగిపోయింది. ఒక్కగానొక్క కుమారుడిని కోల్పోయిన తల్లిదండ్రుల రోదనలు గ్రామస్తులను కదిలించాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. అంతటి దుఃఖంలో కూడా సమాజానికి ఉపయోగపడేలా అవయవదానానికి ముందుకు రావడం పట్ల గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు ఆ కుటుంబాన్ని ప్రశంసించారు. స్ఫూర్తిదాయకంగా నిలిచిన కుటుంబం..హరీష్ గౌడ్ కుటుంబం చూపిన మానవత్వం సమాజానికి గొప్ప సందేశాన్ని అందించింది. అవయవదానం ద్వారా మరణానంతరం కూడా మనిషి ఇతరులకు జీవం ఇవ్వగలడనే సత్యాన్ని మరోసారి గుర్తుచేసింది. ఇటువంటి ఘటనలు అవయవదానం పై ప్రజల్లో అవగాహన పెంచడమే కాకుండా మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణగా నిలుస్తున్నాయి. ఈ సంఘటన ఒక కుటుంబానికి అపారమైన దుఃఖాన్ని మిగిల్చినా, ఎనిమిది కుటుంబాల్లో ఆనందాన్ని నింపింది. హరీష్ గౌడ్ పేరు సమాజంలో చిరస్థాయిగా నిలిచేలా ఈ అవయవదానం నిలిచిపోతుంది.

## గురుకులాల్లో వసతుల కల్పనే లక్ష్యం

వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పష్టం చేశారు. శనివారం మోత్కూరు పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగిన కలెక్టర్, అక్కడి పారిశుధ్యం, తరగతి గదుల నిర్వహణను నిశితంగా పరిశీలించారు. ముఖ్యంగా సోషల్ వెల్ఫేర్ హాస్టల్ భవనంలో ఉన్న వాటర్ లీకేజీ సమస్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. భవన పటిష్టతకు, విద్యార్థుల ఆరోగ్యానికి ఆటంకం కలగకుండా లీకేజీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని గురుకులాల్లో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడిన కలెక్టర్, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర నైపుణ్యాల్లోనూ రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం విద్యార్థులతో కలిసి నేలపై కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. భోజనంలో మెనూ పాటిస్తున్నారా లేదా, కూరగాయలు మరియు బియ్యం నాణ్యత ఎలా ఉందనేది స్వయంగా రుచి చూసి తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి విద్యార్థికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని, వసతి గృహాల్లో ఎక్కడా అపరిశుభ్రత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ బాలాజీ, మున్సిపల్ కమిషనర్ సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడా వేడుకలు ప్రారంభం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడా వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రాష్ట్ర మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని క్రీడా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. ప్రజాప్రతినిధులు కూడా క్రీడల్లో భాగస్వామ్యం కావడం ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు క్రీడల్లో పాల్గొనడం రాష్ట్రంలో ఆరోగ్యకర జీవనశైలికి దోహదం చేస్తుందని ఆయన అన్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు వివిధ క్రీడల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఆహ్లాదకర వాతావరణంలో ప్రారంభమైన ఈ క్రీడా వేడుకలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. జిల్లా ప్రజల దృష్టిని ఆకర్షించిన ఈ కార్యక్రమం విజయవంతంగా మొదలైంది.

# తాజ్ పూర్ లో రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శన

భువనగిరి రూరల్ మార్చి 28 ప్రభాతవార్త



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భువనగిరి మండలం తాజ్ పూర్ లో శనివారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలకు చెందిన విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ ప్రదర్శన, రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డా. ఎం. గోవర్ధన్ ( రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ) మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తమ కళాశాల విద్యార్థులు వ్యవసాయ క్షేత్రంలోని మెలుకువలను చేపట్టడం సంతోషకరం అన్నారు. విద్యలో భాగంగా విద్యార్థులకు 3 సంవత్సరాల చదువు అనంతరం విద్యార్థులు ఒక గ్రామాన్ని ఎన్నుకొని అక్కడ ఒక 6 నెలల పాటు రైతులతో కలిసి పంట పొలాల్లో తిరుగుతూ వ్యవసాయానికి సంబంధిత సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. విద్యార్థులకు తెలియని విషయాలు రైతుల దగ్గర నేర్చుకొని వారు చదువుకున్న చదువును రైతు సమస్యల పరిష్కారానికి నూతన టెక్నాలజీ ద్వారా అత్యధిక పంటలు పండే విధానాలను అవలంబించాలని తెలిపారు. సమావేశంలో సర్పంచ్ రేకల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఏర్పాటు చేసిన రైతు సందర్శన తాజ్ పూర్ లో ఏర్పాటు చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్, డా. డి. శ్రీలత (యాదాద్రి భువనగిరి జిల్లాలో గిజిజురీ కు ప్రధాన శాస్త్రవేత్త), శ్రీనివాస్,మండల రైతులు కంచి మల్లయ్య, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, ఎస్కె గాలిబి యాకుబ్, బొమ్మరపు రామకృష్ణ, బొమ్మారపు లక్ష్మీ బాలరాజు, బిట్కూరు మహేష్, వరిగంటి మానస నాగరాజు, ఎస్కెహైమద్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, భువనగిరి మండల పరిధి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులు, పాల్గొన్నారు

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల పట్టివేత

డిండి, మార్చి 27, ప్రభాతవార్త,



అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి ఎస్ఐ సి.హెచ్.బాలకృష్ణ వెల్లడించారు. ఇందుకు సంబంధించి ఎస్సై అందించిన వివరాల ప్రకారం శనివారం రోజున మండలంలోని వావిల్ కోల్ గ్రామంలో మూడు ఇసుక ట్రాక్టర్లు లు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం తెలియగానే డిండి పోలీసుల రంగంలో దిగారు. వెంటనే రెండు ఇసుక ట్రాక్టర్లు లను పట్టుకోగా ఒక ట్రాక్టరు గల వ్యక్తి పరిపోయినాడు. ఈ మూడు ట్రాక్టరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

అడ్డగూడూరు, మార్చి 28 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని అజింపేట గ్రామ శివారులో ఉన్న మూసి వాగు నుంచి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 20 ట్రాక్టర్లను, జెసిబిను అధికారులు పట్టుకున్నారు. శనివారం జరుగుతున్న ఈ అక్రమ రవాణాపై సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు అడ్డగూడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

# శిక్షణ పొందిన వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి

**గుండాల, మార్చి 28 ప్రభాతవార్త:** మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నూతనంగా గెలుపొందిన వార్డు సభ్యులు ఐదు రోజులపాటు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. శనివారం ఎంపీడీవో చండీరాణి, మండల పంచాయతీ అధికారి సలీం సమక్షంలో వార్డు సభ్యులకు శిక్షణ పూర్తి చేసిన ధృవీకరణ పత్రాలను అందజేశారు.



ఈ సందర్భంగా ఎంపీడీవో చండీరాణి మాట్లాడుతూ, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాల్లో వీధి దీపాలు, త్రాగునీరు, పచ్చదనం, పరిశుభ్రత, రోడ్లు, మోరీల అభివృద్ధి వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి ఒకే దిశలో సమన్వయంతో పనిచేస్తేనే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. గ్రామానికి అనుసంధానమైన అంగన్వాడి కేంద్రాలు, మహిళా సంఘాలు, ప్రాథమిక విద్య, గ్రామ గ్రంథాలయం, దేవాలయాలు, నర్సరీలు, చౌక ధర దుకాణాలు వంటి విభాగాలతో సమన్వయం చేసుకుని పంచాయతీ రాజ్ చట్టానికి అనుగుణంగా సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, శిక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# జాతీయ రహదారిపై కారు దగ్ధం

బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త:



వరంగల్ హైదరాబాద్ జాతీయ రహదారిపై కారు పూర్తిగా దగ్ధమైన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. మండలంలో ని కొండమడుగు మెట్టు వద్ద జాతీయ రహదారిపై వరంగల్ నుండి హైదరాబాద్ వెళుతున్న టీఎస్03 ఇయన్6575 నెంబర్ గల కారు కొండమడుగు మెట్టు జైన్ కంపెనీ వద్దకు చేరుకో గానే కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడం అప్రమత్తమైన కారు డ్రైవర్ కారు పక్కకు ఆపి అందులో ఉన్న యజమానుల దంపతులు కారు దిగి పక్కకు వెళ్లారు. కారులో మంటలు వేగంగా వ్యాపించడంతో కారు పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించినప్పటికిని సకాలంలో చేరుకోలేకపోయారని స్థానికులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి

హుజుర్ నగర్ క్రైమ్,మార్చి28, ప్రభాత వార్త :



ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళ మృతి చెందిన ఘటన శనివారం హుజూర్ నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మాదుగుల కుసుమ (42) తమ వ్యవసాయ క్షేత్రంలో మేకలను మేపటానికి వెళ్ళింది. ఈ క్రమంలో మేకలు మేత వేసుకుంటూ పొలంలోని బావిగడ్డకు వెళ్లాయి. వాటిని అక్కడి నుంచి పంపించడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడింది. కొద్దిసేపటి తర్వాత గమనించిన స్థానికులు 108లో హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన డాక్టర్లు అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. మృతురాలు భర్త మాదుగుల పరుశురాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ బి మోహన్ బాబు తెలిపారు.

# ఆత్మకూర్ ఎం అంగడి సంత వేలంపాట 65 వేలు ఆదాయం.

ఆత్మకూరు ఎం మార్చి 28 ప్రభాత వార్త.



ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో ప్రతి సోమవారం నాడు జరిగే అంగడి సంత వేలంపాట లో గ్రామ సర్పంచ్ బి సు ధనలక్ష్మి చందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో రాములునాయక్, మండల పంచాయతీ అధికారి శ్యాం కుమార్ ,గ్రామ కార్యదర్శి, ఆంబోజు శేఖర్ సమక్షంలో సంత వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో అత్యధికంగా పాడిన లోడి ప్రదీప్ గొర్రెల మేకలకు 45000 పాడి చేతికిచ్చుకున్నారు అనంతరం గొర్రెల మేకలకు మజ్జిగ రాంబాబు 20వేలకు పాట పాడి చేతికిచ్చుకున్నారు ,ఈ కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

**అనంతగిరి మార్చి 28 ప్రభాత వార్త:**



తమకు ప్రాణహానీ ఉంది రక్షణ కల్పించండి అంటూ మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన కన్నేటి భాగ్యమ్మ,రామారావు వృద్ధ దంపతులు మీడియా ముందు వాపోయారు.శనివారం వారి నివాసంలో పత్రిక ముఖంగా మాట్లాడుతూ గ్రామంలో 1.20 గుంటల భూమిని కొనుగోలు చేశామని అట్టి భూమికి మేమే హక్కుదారుగా ఉన్నామని తెలిపారు.ఈ క్రమంలో అట్టి భూమిని అదే గ్రామానికి చెందిన తన సోదరుడు కన్నేటి నాగయ్య తన భార్య పేరుపై భూమిని ఆక్రమించి అప్పటి గ్రామ రెవిన్యూ అధికారితో కుమ్మక్కై అక్రమంగా పట్టా చేయించు కున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని కోర్టు ద్వారా, కలెక్టర్,తాసిల్దార్ తమ బాధను వెళ్ళబుచ్చామని అన్నారు.న్యాయబద్ధంగా భూమిపై వృద్ధ వయస్సులో పోరాడుతున్న క్రమంలో అక్రమ పట్టాదారులు తమపై దాడులకు పాల్పడి బెదిరింపులకు గురుచేస్తున్నారని రోదించారు.ఇంట్లో ఒంటరిగా జీవనాన్ని సాగిస్తున్నామని వారి వల్ల తమకు ప్రాణహానీ ఉంటుందని వాపోయారు.కష్టపడి కూడా పెట్టుకున్న సొమ్ముతో భూమిని కొనుగోలు చేసినప్పటికీ అక్రమ మార్గంలో పట్టాను చేసుకున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తప్పి న్యాయం చేయాలని వారు మీడియా ద్వారా అధికారులను వేడుకున్నారు.

## ప్రయాణం సమయంలో నిర్లక్ష్యం వద్దు



**మునగాల, మార్చి 28, ప్రభాతవార్త**

:ప్రయాణ సమయంలో నిర్లక్ష్యం చేయవద్దని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ కోరారు. ప్రయాణ సమయంలో ప్రతిఒక్కరూ సురక్షితంగా గమ్యం చేరడం లక్ష్యంగా రాష్ట్ర పోలీసు శాఖ రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా ఈరోజు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్ ప్రమాదం, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదం అంటూ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగం పై గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాల పట్ల, సురక్షిత ప్రయాణం పట్ల, రహదారుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రజల అజాగ్రత్తల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు గమనించి ప్రమాదాల నివారణకు బాధ్యత వహించాలని కోరారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ఆలేరు, మార్చి 28 (ప్రభాతవార్త):**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతుల కళ్లలో ఆనందం చూడడమే విప్ బీర్ల అయిలయ్యలక్ష్యమని మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ పేర్కొన్నారు. శనివారం గంధమల్ల నుంచి ఆలేరు పెద్ద వాగు నీరు చేరిన సందర్భంగా చైర్మన్ ఆధ్వర్యంలో బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా సాగు లేకుండా ఉన్న ప్రాంతానికి అపర భగీరథుడిగా ఎమ్మెల్యే అయిలయ్య కృషి చేసి, వాగును పునరుద్ధరించి రైతులకు సాగునీరు అందించడంలో ముందుండి సహకరించారని అన్నారు. దీని వల్ల రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తోందని, గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, పట్టణ అధ్యక్షుడు ఎజాస్, ఓబీసీ రాష్ట్ర మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, జైనుద్దీన్, ఎమ్మెస్ విజయకుమార్, సాగర్ రెడ్డి, దూసరి మురళి, పోరెల సతీష్, ఆలేటి అనిల్, కౌన్సిలర్లు వానరాశి మరియమ్మ మార్క్, మల్లెల సరిత శ్రీకాంత్, పస్తం ఆంజనేయులు, జూకంటి సంపత్, నీరజ, ఎండి సలీం, రాజశేఖర్, మల్లేష్, తలపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అనంతగిరి మార్చి 28 ప్రభాత వార్త:**

తమతో కలిసి మెలిసి తిరిగిన స్నేహితుడు అకస్మికంగా మరణించగా అతని కుటుంబానికి అండగా మేమున్నామంటూ తోటి స్నేహితులు ముందుకొచ్చారు.మండలంలోని త్రిపురవరం గ్రామానికి చెంది నస్నేహితుడు కొరివి సత్యనారాయణ ఆకస్మిక మరణానికి చింతిస్తూ అతని కుటుంబానికి 1996 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు.45000 రూపాయలు,75 కెజిల బియ్యం సేకరించి మిత్రుని తల్లి కొరివి ధనమ్మ కు సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వంగవీటి రాజశేఖర్,మామిడి నరసింహారావు సట్టు.నాగరాజు,కాసాని ధనమూర్తి, నరసింహ చారి,ఏనుగు శ్రీను,వెంకటేశ్వర్లు, సురేష్,వర్మ,విజయ్, హసన్,జ్యోతి,కళావతి,రవి,ఉపేందర్,అప్పిరెడ్డి,సైదేశ్ పాల్గొన్నారు.

## కిట్స్ లో నైపుణ్యాభివృద్ధి పై శిక్షణ..



**కోదాడ, మార్చి 28, ప్రభాతవార్త:**

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో శనివారం బీటెక్ ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ , మూడవ సంవత్సరం చదువు తున్న విద్యార్థినులకు, టాస్క్ నిపుణులు పి. మనోజ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ తరగతులలో విద్యార్థి నులకు సాఫ్ట్ స్కిల్స్ ప్రోగ్రాం మీద అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచం లో విద్యార్థినులు వివిధ నైపుణ్యాలను పెంపొందించుకున్నప్పుడు మాత్రమే ఉన్నత ఉపాధి అవకాశాలు అందుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, విభాగాధిపతి స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థి నులు పాల్గొన్నారు.

## పర్యావరణ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**కోదాడ, మార్చి 28, ప్రభాతవార్త :**



స్థానిక కె.ఆర్.ఆర్ .ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎకోక్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఆర్గానిక్ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.హదాస రాణి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ మానవులంతా ప్రకృతికి దగ్గరగా జీవించాలని, ప్రతిఒక్కరు మొక్కలు పెంచాలని, నీటిని వృథా చెయ్యొద్దని బావితరాలకు కాలుష్యం లేని సమాజాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిమీద ఉందన్నారు. ఇండియన్ ఆర్మీ ఫోర్స్ అధికారి శ్రీరామ్, ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీహెచ్డీ పరిశోధకుడు గోపాల్, సాహితీ వేత్త కృష్ణమూర్తి పాల్గొన్నారు.కళాశాల విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో పర్యావరణ రహిత వస్తువులను, ఆహార పదార్థాలను ప్రదర్శించారు. గాలిని నీటిని నిప్పును అడవులను రక్షించాలని విద్యార్థులు వివిధ పర్యావరణ రహిత ప్రాజెక్ట్ లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చందా అప్పారావు, అధ్యాపకులు బి సైదిరెడ్డి, నాగిరెడ్డి, నిర్మలా కుమారి ఫ్రాన్సిస్, జి సైదులు వెంకటేశ్వర రెడ్డి, శ్రీలత, పల్లెపాటి సైదులు, ఎస్ ఎం రఫీ, ఆకుల రాజు, కే సైదులు రాజు సైదమ్మ, సుమలత శ్రీలక్ష్మి, మల్లయ్య, అధ్యాప కేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## రూ.1,31,255 రికవరీ చేయాలని ఆదేశాలు



**నడిగూడెం, మార్చి 28, ప్రభాతవార్త**

:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి 16వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగింది. గ్రామాల వారిగా చేపట్టిన పనులపై వివరాలను వెల్లడించారు. రూ.1,31,255 రికవరీ చేయాలని అధికారులు ఆదేశించారు. రూ.16,000 జరిమానా విధించేలా నిర్ణయించారు. మండలంలోని 16 గ్రామాలలో ఉపాధి పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి గ్రామాల్లో ఈ నెల 20 నుంచి 26 వరకు సామాజిక తనిఖీ చేపట్టారు. మండల స్థాయిలో నిర్వహించిన తనిఖీలు పలు అంశాలు వెల్లడయ్యాయి. జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శిరీష, ఎంపీడీవో మల్సూర్ నాయక్, కోదాడ క్లస్టర్ ఏపీ డి యామిని, అసిస్టెంట్ ఇంజనీర్ లావణ్య, అంబుడ్స్ మెన్ లచ్చిరాం, నరేందర్, రామకృష్ణ, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. గ్రామాల వారీగా పూర్తిస్థాయి పరిశీలన చేశారు.

## పరీక్షా కేంద్రాల తనిఖీ

**నడిగూడెం, మార్చి 28, ప్రభాతవార్త**

:స్థానికంగా బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షా కేంద్రాలను శనివారము ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేశారు. గణితం పరీక్ష నిర్వహించగా స్క్వాడ్ బృందం సభ్యులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈనెల 14న 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు నాలుగు పరీక్షలు పూర్తయ్యాయి. భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రం పరీక్షలు జరగాల్సి ఉంది. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని స్క్వాడ్ బృందం సభ్యులు సిఎస్ లను అడిగి తెలుసుకున్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి



**నడిగూడెం, మార్చి 28, ప్రభాతవార్త :**

మండలంలోని వల్లాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ కేశగాని సరిత లక్ష్మణ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సరిత మాట్లాడుతూ అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సూచనలు సలహాలు ఇవ్వాలని కోరారు. గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణము, తదితర సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సీతా రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**శ్రీ రామనవమి మరుసటి రోజు కళ్యాణం జరపడం ఇక్కడి ప్రత్యేకత**

**రామ నామస్మరణతో మార్మోగిన ఊరు**

**భక్తి శ్రద్ధలతో రాములోరి కళ్యాణంలో పాల్గొన్న గ్రామస్తులు**

**గుర్రంపోడు,మార్చి 28, ప్రభాతవార్త :**

గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఆలయ చైర్మన్ అయితగోని పరమేష్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.శ్రీ రామనవమి మరుసటి రోజు కళ్యాణాన్ని జరపడం ఇక్కడి ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా గ్రామం మొత్తం రామ నామస్మరణతో మార్మోగింది.ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించిన అనంతరం ఎదుర్కొల్లా కార్యక్రమంతో మొదలైన రాములోరి కల్యాణ ఉత్సవం కన్నుల పండువగా జరిపారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక భావనలో ముంచెత్తింది.గ్రామస్తులు కుటుంబ సమేతంగా హాజరై భక్తి శ్రద్ధలతో కళ్యాణంలో పాల్గొన్నారు. మహిళలు మంగళహారతులు పట్టి,



పురుషులు రామనామ జపంతో పాల్గొనగా, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.ఈ వేడుకలతో కొప్పోల్ గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.గ్రామంలో ఐక్యత,ఆధ్యాత్మికతకు ప్రతీకగా ఈ మహోత్సవం నిలిచిందని గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, ఆలయ సేవకులు పాల్గొన్నారు

# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాలు

**త్రిపురారం, మార్చి 28. ప్రభాతవార్త:.**

పంచాయతీరాజ్ 2018 చట్టం ప్రకారం గ్రామపంచాయతీ పాలనలో తాము నిర్వహించే బాధ్యత, తమకున్న హక్కులు తదితర పలు అంశాలపై గత ఐదు రోజులుగా స్థానిక రైతు వేదికలు నిర్వహిస్తున్న వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ కార్యక్రమాలు శనివారం ముగిసినట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి తెలిపారు. మండలంలోని 32 గ్రామపంచాయతీలలో గల 270 మంది వార్డు సభ్యుల లో మొదటి విడతగా ఈనెల 23 నుండి 25 వరకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాలలో 16 గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు శిక్షకులు నరసింహచార్యులు, నరసింహస్వామి పంచాయతీరాజ్ చట్టం 2018 తోబాటు గ్రామపంచాయతీ పాలకమండలిలో తమకున్న బాధ్యతలు, విధులలో భాగంగా పాలకమండలిలో సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకుంటూ గ్రామపంచాయతీల సమావేశాల అజెండా, సభ్యుల హాజరు,కోరము, తీర్మానాలు, గ్రామ సభల నిర్వహణ అందులో తమ పాత్ర గ్రామాభివృద్ధి ప్రణాళికల తయారీ, పారిశుధ్యం,త్రాగునీరు, బడ్జెట్, ఇంటి పన్నులు, వీధి దీపాల నిర్వహణ, వనమహోత్సవం తదితర పలు అంశములపై శిక్షణ



కార్యక్రమంలో వార్డు సభ్యులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా తమ తెలుసుకున్న పలు అంశాలను అవగాహన తో సమిష్టి నిర్ణయాలతో గ్రామాభివృద్ధికి దోహదపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పేర్ల ఊర్మిళ, ఇంచార్జ్ ఎంపీవో వల్లాల శివ, సీనియర్ అసిస్టెంట్ చెన్నూరు భరద్వాజ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు

## బుద్ధ వనం సందర్శించిన ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు

**నాగార్జునసాగర్, ప్రభాతవామ్తార్చి, 28:**

నాగార్జునసాగర్ బుద్ధవనాన్ని శనివారం నాడు ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులు సందర్శించారు. హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలంక బుద్ధ శాసన మత సాంస్కృతిక శాఖ మంత్రి హెనిడుమ సునీల్ సెనెవి విజయ విహార్ అతివృహానికి చేరుకోగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, టూరిజం హోటల్స్ జనరల్ మేనేజర్ నాదన్, మిర్యాలగూడ డి. ఎస్. పి రాజశేఖర్ రాజు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 22 దేశాలకు చెందిన ప్రొఫెసర్లు, బౌద్ధ భిక్షువులు, బౌద్ధ నిపుణులు బుద్ధవనం చేరుకోగా ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధులకు టిబెట్ సంప్రదాయ పద్ధతిలో వాయిద్యాలతో స్వాగతం పలికారు. బుద్ధ వనములో బుద్ధుని పాదాల వద్ద పుష్పాంజలు ఘటించిన అనంతరం మహాస్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం పలు దేశాలకు చెందిన బౌద్ధ సంప్రదాయ పద్ధతిలో చాటింగ్ చేస్తూ ధ్యానం చేశారు. యుద్ధ సమయంలో ఇటువంటి శాంతి సదస్సులు నిర్వహించడం మంచి పరిణామం అన్నారు. భారతదేశానికి శ్రీలంకకు గతంలోనే మైత్రి సంబంధాలు ఉన్నాయని వాటిని



భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ప్రముఖ బౌద్ధ గురువు వియత్నాం బౌద్ధ సంఘం ఉపాధ్యక్షులు తోచ్ నట్, గగనమాలిక్ ఆధ్వర్యంలో బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య చెరువతో ఇటువంటి శాంతి సదస్సు ద్వారా భవిష్యత్తులో ఎంతో మార్పు రాగలదని ఆకాంక్షి ంచారు. వీరితోపాటు ఆంధ్రప్రదేశ్ టూరిజం మాజీ సీ ఎం డి,బుద్ధవనం గైడర్ చెన్నూరు ఆంజనేయ రెడ్డి, తెలంగాణ టూరిజం ఏజీఎం జంగయ్య, పెద్దవూర తాసిల్దార్ శ్రీదేవి, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర, బుద్ధవనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యామసుందర్రావు తదితరులు ఉన్నారు. ప్రపంచ బౌద్ధ శాంతి సదస్సు ప్రతినిధుల సాగర్ సందర్శన సందర్భంగా సాగర్ సిఐ శ్రీను నాయక్, హాలియా సీఐ సతీష్ ల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాట్లను చేశారు

## పజ్జూరి నారాయణ మృతి పార్టీకి తీరని లోటు

**మోతె, మార్చి 28 ప్రభాతవార్త.**

.మండలంలోని రాఘవపురం ఎక్స్ రోడ్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు పజ్జూరి నారాయణ మృతి పార్టీకి తీరని లోటని కోదాడ మాజీ శాసనసభ్యుడు బొల్లం మల్లయ్య అన్నారు.శనివారం నారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ ఆరే లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మద్ది మధుసూదన్ రెడ్డి, మండల నాయకులు సతీష్, దేవుల, మాజీ సర్పంచులు మూడ్ కృష్ణ నాయక్, బాబు నాయక్, గంగులు, గాంధీ, వెంకన్న, మండవ రాముడు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీ రామ భక్తులతో ముస్లీం సోదరుల అలయ్ బలయ్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 28:**



హాలియా పట్టణంలో శ్రీ రామ నవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించింన సీతారామ కళ్యాణం ఉరేగింపు ర్యాలి లో అధిక సంఖ్యలో పాల్గొన్న రామ భక్తులకి అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలియా మైనారిటీ సోదరులు శుభాకాంక్షలు తెలుపుతూ మజ్జీగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమీర్ అలి మాట్లాడుతూ ముందుగా భక్తి శ్రద్ధలతో ఘనంగా శ్రీరామ నవమి జరుపుకుంటున్న భక్తులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సభను విజయవంతం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 28:**



ఏప్రిల్ 14వ తేదీన నిర్వహించే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభను జయప్రదం చేయాలని నేషనల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ బోయిని చంద్ర శేఖర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం హాలియా పట్టణ కేంద్రంలోని ళి!!తీ అతిథి గృహంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ జిల్లా శేఖర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభను విజయవంతం చేయాలని సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జోన్ చీఫ్ ఇంచార్జ్ ప్రభు కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ మంచాల, జిల్లా అధ్యక్షులు రావులపాటి రవి శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భాషిపాక శివ, నియోజక వర్గ ఇంచార్జ్ జిల్లా శేఖర్, లింగాల సైదులు, మామిడి లక్ష్మణ్, గడ్డమీది మహేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## క్షయ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం

**"బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త:**



క్షయ (టి బి) రహిత జిల్లాగా మార్చడమే ప్రధాన లక్ష్యమని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం. మనోహర్ అన్నారు. మం డలంలోని గూడూరు గ్రామంలో దీర్ఘకాలికంగా దగ్గుతో బాధప డుతున్న, ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి, ఊపిరి తిత్తుల సమస్యలున్న వారికి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రత్యేక పరీక్షలతో పాటు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, టి బి రహిత జిల్లాగా రాష్ట్రానికే జిల్లాను ఆదర్శంగా నిలవాలని ఆ దిశగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పనిచేస్తున్నదని అన్నారు.టి బి ప్రారంభ దశ లక్షణాలను గుర్తించి అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.టి బి ముక్త్ భారత్ లో భాగంగా టి బి పర్యవేక్షణ ఎక్స్ రే ద్వారా వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి ఉచిత చికిత్స, మందులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ వంశీ, డాక్టర్లు శ్రావణ్ కుమార్, మనిషా, హెచ్ ఓ ప్రవీణ్, ల్యాబ్ టెక్నీషియన్ నర్సయ్య, ఆశా వర్కర్లు పద్మ, శశికళ, వనజ తదితరులు పాల్గొన్నారు.

# బోయగుబ్బ అంగన్‌వాడీల పర్యవేక్షణ, సహాయ కమిటీ ఎన్నిక

**చిట్యాల రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని బోయగుబ్బ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల సమగ్ర పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గ్రామ స్థాయిలో కమిటీని శనివారం ఎన్నుకున్నారు. పర్యవేక్షణ కమిటీ మరియు సహాయ కమిటీ చైర్మన్‌గా గ్రామ సర్పంచ్ రేగులగడ్డ స్వామి, కన్వీనర్ గా అంగన్‌వాడీ టీచర్ ఆర్. సైదమ్మ కమిటీ సభ్యులుగా ఆశాకార్య కర్త అంతటి స్రవంతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చిన్నారుల తల్లులు రేగులగడ్డ మమత, గందమల్ల విజయలక్ష్మి, గర్భిణీ అంతటి ధనలక్ష్మి, వీఓ ప్రతినిధులు రెడ్డిమల్ల అండాలు, రెడ్డిమల్ల జ్యోతి, కిషోరబాలిక రేగులగడ్డ అఖిలతో పాటు పలువురు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువాలతో ఘనంగా సత్కరించి శుభా కాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న అంగన్‌వాడీ సేవలను సమర్థవంతంగా అమలయ్యేలా కమిటీ కట్టుదిట్టంగా పర్య వేక్షి స్తుందని తెలిపారు. కేంద్రాలకు సరఫరా అవుతున్న పోషకాహార పదార్థాలు సమయానికి, నాణ్యంగా లబ్ధిదారులకు చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. బాలామృతం, పాలు, గుడ్లు, బియ్యం, పప్పు వంటి ఆహార పదార్థాల పంపిణీని నిరంతరం పరిశీలిస్తూ ఎటువంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి నెలా పంపిణీ అయ్యే సరుకుల



నాణ్యతపై కూడా కమిటీ పర్యవేక్షణ ఉంటుందని వివరించారు. అదేవిధంగా ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా గర్భిణులు, బాలింతలకు అందించే భోజన నాణ్యతను కూడా తనిఖీ చేస్తామని, పిల్లల పోషణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. అంగన్‌వాడీ లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందేలా పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించ డానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.




# అంగన్వాడీలో చిన్నారులకు అన్నప్రాసన

**చిట్యాల రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం చిన్నారులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి గ్రామ సర్పంచి రేగులగడ్డ స్వామి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. అనంతరం మొదటి ఆరు నెలల పాటు తల్లిపాల ప్రాముఖ్యత, బిడ్డకు 6 నెలలు నిండిన తర్వాత అనుబంధ ఆహార అవసరంపై తల్లులు, గర్భిణు లకు అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు ఆర్. సైదమ్మ, జె. నవనీత ధనమ్మ, శాంతి అనురాధ, విజయలక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు

# కనుల విందుగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త మార్చి 28**

శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని మాండ్ర గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహ చార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ, పుణ్యాహవాచనం, స్వామివారి పాద ప్రక్షాళన, యజ్ఞోపవీత ధారణ, జిలకరబెల్లం వంటి వివిధ కళ్యాణ తంతులను శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో అర్చక బృందంగా ఉత్తరపల్లి మణికంఠ చార్యులు, మునోజు నవీన్ శర్మ, కొత్తపేట నరసింహచార్యులు, చొల్లేటి నరేష్ చార్యులు పాల్గొన్నారు. మాండ్ర, ఉత్తటూర్ గ్రామాల సర్పంచ్ దొండ రమేష్, కోళ్ళ రామకృష్ణ, యాళ్ల రామకృష్ణ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, మేడి



రవి, తేరటిపల్లి ఉపేందర్, జేరిపోతు రమేష్, మెట్టు రాములు, మిర్యాల దనయ్య తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించి పులకితులయ్యారు.

# చెరువుగట్టు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 28**



ప్రజా ప్రభుత్వంలో భాగంగా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం చొరవతో చెరువుగట్టు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు. అందులో భాగంగా గ్రామానికి చెందిన కోక రామలింగయ్య మొదటగా తమ ఇల్లు నిర్మాణాన్ని పూర్తి చేసుకుని, ఈరోజు చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణయ్య ఆధ్వర్యంలో గృహప్రవేశం కార్యక్రమాన్ని శనివారం ఆనంద ఉత్సాహాలతో నిర్వ హించారు. తమ సొంత ఇంటి కలనిరవేర్చినందుకు ప్రభుత్వానికి వారు కొనుతజ్ఞతలు, సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రెగట్టే రాజశేఖర్ రెడ్డి, జిల్లా నాయకులు రెగట్టే నవీన్ రెడ్డి, వార్డు సభ్యులు రెగట్టే లక్ష్మమ్మ నరసింహారెడ్డి, చీర లింగయ్య, కుకూట్ల శ్రీకాంత్, వంటేపాక శిరీష, శివ పాల్గొన్నారు.

# రాజీ పడి రాజమార్గంలో జీవించాలి

**భువనగిరి రూరల్ మార్చ్ 28 ప్రభాతవార్త** జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాలను జిల్లా పరిదిలోని అన్ని కోర్టులలో శనివారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని భువనగిరి కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు ఆధ్వర్యంలో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి కుటుంబ వివాదాన్ని భార్య, భర్తలు రాజి పడి కేసును పరిష్కరించిన విధానాన్ని, దంపతులను అభి నందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్టులో పెండింగులో ఉన్న రాజీ పడదగిన కేసులలో పరిష్కరించుకోవడం వల్ల కక్షిధారులకు సమయం, డబ్బు ఆదాతో పాటు శాంతియుత జీవనం కొనసాగించ వచ్చని అన్నారు. చిన్న చిన్న కారణాలతో వివాదాలకు దారి తీసిన సమస్యలను రాజీ ద్వారా పరిష్కరించుకొని స్నేహపూర్వక వాతావరణం లో సంతోషంగా ఉండాలని అన్నారు. జిల్లా పరిధిలో నిర్వహించిన లోక్ అదాలత్ లో భాగంగా శనివారం జిల్లావ్యాప్తంగా 7 సివిల్ కేసులతో పాటు 2163 క్రిమినల్ కేసులు, 23 పి ఎల్ సి కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, ఫోక్సో కోర్టు స్పెషల్ జడ్జి మిలింద్ కాంబ్లీ, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, రెండవ తరగతి మెజిస్ట్రేట్ జ్యోతిరావు, లోక్ అదాలత్ సభ్యులు జి నాగేంద్రమ్మ, కె. మల్లేష్, సి. హెచ్. ఐలయ్య, కె. గోపాల్ రావు, న్యాయ వాదులు, పోలీసు యంత్రాంగం పాల్గొన్నారు. అనంతరం రాజీ పడిన కక్షిదారులకు అవార్డు పత్రాలను అందజేశారు.

# అనసూయమ్మకు నివాళులు అర్పించిన సర్పంచ్ నాయకులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 28**



నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన మేడిశెట్టి శ్రీను మాతృమూర్తి అన సూయమ్మ అనారోగ్యంతో శనివారం అకాల మరణం చెందారు. ఈ సందర్భంగా వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నార్కెట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరి పోతుల భరత్, నాయకులు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వడ్డెగోని రామలింగం, చల్ల వాసుదేవ్, దోసపాటి కోటయ్య, అల్లంపల్లి కిషన్, దోసపాటి విష్ణు, పసునూరి వెంకట్, చల్ల సతీష్, జిల్లా చిన్న, బోడ ధోని, పట్టణ ఆర్యవైశ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల దాడులను పకడ్బందీగా నిరోధించాలి

**యాదాద్రి ,భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** వీధి కుక్కల దాడులను నివారించి, ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ మీటింగ్ హాల్‌లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, పశుసంవర్ధక శాఖ సంబంధిత అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వీధి కుక్కల బెడద అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. కుక్కల నియంత్రణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభావిత ప్రాంతాల్లో కుక్కలను బంధించడం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కుక్కకాటు ద్వారా వ్యాపించే రేబిస్ వ్యాధిని నివారించేందుకు వీధి కుక్కలను గుర్తించి, వాటికి యాంటీ రేబిస్ టీకాలు వేయాలని స్పష్టం చేశారు. అలాగే కుక్కల జనాభాను నియంత్రించేందుకు పెద్దఎత్తున స్టెరిలైజేషన్ (జనన నియంత్రణ) ఆపరేషన్లు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, ఆర్టీసీ బస్టాండ్‌లు వంటి ప్రజలు అధికంగా రాకపోకలు చేసే ప్రాంతాల్లో ఉన్న కుక్కలను వెంటనే నియంత్రించాలని పేర్కొన్నారు. స్టెరిలైజేషన్ అనంతరం కుక్కలను తగిన షెల్టర్లలో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారులపై వీధి కుక్కలు మరియు ఇతర జంతువులు సంచరించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు ప్రత్యేక పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ఆసుపత్రుల వద్ద కుక్కలను గుర్తించి, వాటికి స్టెరిలైజేషన్ చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా ఎస్పీ అక్షాంక్ష యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలో వీధి కుక్కలను గుర్తించి వాటికి స్టెరిలైజేషన్ చేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా జనాభా ఎక్కువ ఉండే చోట క్రమం తప్పకుండా డ్రైవ్ నిర్వహించి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయాలన్నారు. అలాగే కుక్కలు రోడ్లపై తిరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై తిరిగే జంతువులను, కుక్కలను తరచూ పెట్రోలింగ్ చేస్తూ గుర్తించి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్ అండ్ బి శాఖ అధికారి సరిత, పశుసంవర్ధక శాఖ అధికారి జానయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా వైద్యశాఖ అధికారి మనోహర్, జిల్లా రవాణా శాఖ అధికారి సాయి కృష్ణ, మున్సిపల్ కమిషనర్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నల్గొండలో ఎన్ హెచ్565 రహదారి అభివృద్ధికి రూ.14.45 కోట్లకు కేంద్ర ఆమోదం

**నల్లగొండ, మార్చి 28, ప్రభాతవార్త:** నకిరేకల్-నాగార్జునసాగర్ జాతీయ రహదారి565 పై రహదారి మెరుగుదల పనులకు భారత ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు నల్గొండ పట్టణ పరిధిలో కిలోమీటర్ 20.300 నుంచి 23.730 వరకు విస్తరించి ఉండగా, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని పానగల్ బైపాస్ రోడ్డు నుంచి డీఈఓ ఆఫీస్ వరకు రోడ్డు విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వం రూ14.45 కోట్లు మంజూరు చేసింది 2025-26 వార్షిక ప్రణాళిక కింద అమలు చేయనున్నారు.రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ (సెంట్రల్ జోన్) విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రకారం, రూ.14.45 కోట్ల అంచనా వ్యయంతో ఈ పనులకు పరిపాలనా, సాంకేతిక మరియు ఆర్థిక ఆమోదాలు లభించాయి. బ్లాక్ టాపింగ్ ద్వారా రహదారి ఉపరితలాన్ని మెరుగుపరచడం జరుగుతుంది. తెలంగాణ ఆర్ బీ శాఖ సమర్పించిన ప్రతిపాదనకు ఎటువంటి మార్పులు లేకుండా పూర్తిస్థాయిలో ఆమోదం లభించింది. టెక్నికల్ నోట్‌లో పేర్కొన్న గడువులోనే పనులను పూర్తి చేయాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అలాగే టెండర్ ఖర్చు ఆమోదించిన అంచనా వ్యయాన్ని 5 శాతం మించితే, సవరణ ఆమోదం తీసుకోవాలని స్పష్టం చేసింది.అమలు సమయంలో కేంద్ర పథకాల కింద జాతీయ రహదారి పనులకు సంబంధించిన అన్ని టెండర్ మరియు అమలు మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని అధికారులు సూచించారు. గతంలో పానగల్ బైపాస్ రోడ్డు (ఇందిరా గాంధీ విగ్రహం) నుంచి రామగిరి, క్లాక్ టవర్ సెంటర్, డీఈఓ ఆఫీస్ మీదుగా సాగర్ రోడ్డు వరకు ఎన్‌హెచ్565 రోడ్డు విస్తరణ కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులు, పలువురి గృహాలు విస్తరణలో పోతుండడంతో ప్రజలు, వ్యాపారులు ఆందోళన చేపట్టారు. వీరిలో కొందరు కోర్టుకు కూడా వెళ్లారు. అప్పటినుంచి ఈ రోడ్డు ఎలాంటి విస్తరణకు నోచుకోకుండా పెండింగ్ లో ఉంది. కాగా, రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు చొరవ తీసుకొని ఈ హైవే రోడ్డును బైపాస్ మీదుగా మార్చారు.పెండింగ్లో ఉన్న ఈ రోడ్డుకు నిధుల మంజూరి కోసం పలుమార్లు మంత్రి కోమటిరెడ్డి కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రిని కలిశారు. ఎట్టకేలకు పెండింగ్లో ఉన్న రోడ్డు అభివృద్ధి పనులకు రూ. 14.45 కోట్లు మంజూ రయ్యాయి. పెండింగ్ లో ఉన్న ఈ రోడ్డు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం పట్ల మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా ఈ రోడ్డును కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రీస్కూల్ మెటీరియల్ అందజేత

**చిట్యాల రూరల్, మార్చి 28, ప్రభాతవార్త :**





భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ) తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలం ఏపూరు గ్రామం లోని అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రీస్కూల్ మెటీరియల్‌ను శనివారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్, మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డితో కలిసి అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్ఈడీ టీవీ, రైస్ కుక్కర్, వాటర్ ఫిల్టర్, స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, బౌల్స్, ప్రీస్కూల్ వర్క్‌బుక్స్, నోట్స్, పెన్సిల్స్, ఆట వస్తువులు, జారుడు బండ తదితర సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల విద్య, పోషణ, సమగ్ర అభివృద్ధికి ఈ ప్రీస్కూల్ మెటీరియల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. చిన్నారుల్లో ప్రాథమిక విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు ఇటువంటి ఉప కరణాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పథకాలతో పాటు ఇలాంటి సిఎస్ఆర్ కార్యక్రమాలు కలిసివస్తే పిల్లల ఆరోగ్యం, మేధో వికాసం మరింత మెరుగుపడుతుందని చెప్పారు. ప్రీస్కూల్ దశలోనే పిల్లలకు సరైన వాతావరణం, అవసరమైన విద్యా సాధనాలు అందించడం వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి అందించిన టీవీలు, ఆట వస్తువులు, పాఠ్య సామగ్రి ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన సేవలు అందేలా అందరూ కలిసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంతంగి ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్, ఉపసర్పంచ్ సైదులు, వార్డ్ మెంబర్ నర్ర వెంకన్న, గ్రామ పెద్దలు, ప్రీస్కూల్ పిల్లల తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, అంశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీ కళాశాల ఫిజికల్ సైన్స్ విద్యార్థుల ఐఐటీ హైదరాబాదు సందర్శన

**నల్గొండ టౌన్ మార్చి 28, ప్రభాతవార్త:** నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఫిజికల్ సైన్స్ విభాగం విద్యార్థులు ఐఐటీ హైదరాబాదును శనివారం సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా, 10:00 తిలీ నుండి 2:00 తిలీ వరకు ముగ్గురు ప్రొఫెసర్లు తమ క్లాసులను నిర్వహించారు. ఆ తరవాత, 2:00 తిలీ నుండి 6:00 తిలీ వరకు, మరికొన్ని ప్రొఫెసర్లు వివిధ అంశాలపై క్లాసులు నిర్వహించారు.మొదటి సెషన్: ప్రొఫెసర్ నరసింహ కుమార్, ఐఐటీ స్థాయిలో సీట్లు ఎలా సాధించాలో, అలాగే సెంట్రల్ యూనివర్సిటీల్లో విద్యార్థులు ఎలా ప్రవేశం పొందగలరో గురించి విద్యార్థులకు సమర్థవంతంగా వివరించారు.ప్రొఫెసర్ రాజేష్ కుమార్ అయ్యర్ ఎడ్యుకేషన్ వ్యవస్థలో, మెలోకల్ (ట్రీస్) గురించి ప్రొఫెసర్ రాజేష్ కుమార్ వివరణ ఇచ్చారు.ప్రొఫెసర్ వెంకయ్య నాయుడు ఐఐటీ యొక్క ప్రాముఖ్యత, మరియు డిగ్రీ కాలేజీల్లో విద్యార్థులు ఎలా సమర్థంగా ప్రిపేర్ అవ్వాలో వివరించారు.రెండో సెషన్: డాక్టర్ రమేష్, హైర్ ఎడ్యుకేషన్ ఫీల్డులో మాథ్స్ (గణితం) యొక్క ప్రాముఖ్యత గురించి సమర్థవంతంగా మాట్లాడారు. ప్రొఫెసర్ సుకుమార్ ప్రొఫెసర్ సుకుమార్, భారతదేశంలో గణిత విభాగం యొక్క పరిశోధనలు మరియు అగ్ర గణ్యమైన అభ్యాసాలు ఎలా ఉన్నాయో వివరించారు.ప్రొఫెసర్ అయ్యప్ప శ్రీనివాస్ ప్రొఫెసర్ అయ్యప్ప శ్రీనివాస్, వివిధ ఐఐటీలు మరియు జామై ప్రోగ్రామ్ గురించి విద్యార్థులకు అవసరమైన మౌలిక విషయాలను వివరించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు శాస్త్రీయ మరియు విద్యా రంగంలో ఉన్నత నూతన మార్గదర్శనలను తెలియ జేసి వారి భవిష్యత్తుకు విద్యార్థు లకు బాటలు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. ఉపేందర్, కళాశాల ప్రిన్సిపల్, ఈ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించారు. డాక్టర్ మధుకర్, దీపకే కనకయ్య, వెంకటేశం బాల పార్వతి తదితర గణిత ప్రొఫెసర్లు ఈ కార్యంలో పాల్గొన్నారు.



# నల్లగొండ వార్త

## చందంపేట మండలం పోల్య నాయక్ తండాలో మండల స్థాయి టోర్నమెంట్

### బహుమతిని అందజేసిన వడితే రమేష్



**చందంపేట ప్రభాత వార్త మార్చ్ 28** మండలం పోల్య నాయక్ తండ మండల స్థాయి టోర్నమెంట్ గెలుపొందిన జట్టు కు ప్రథమ బహుమతి అందించిన టిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ చందపేట మండల పోల్యనాయక్ తండలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతి మరియు సిల్డ్ బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్య రమేష్ అందజేశారు..... అనంతరం వారిని ఆర్గనైజేషన్ సభ్యులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక తీలీళి సర్పంచ్ గోపాల డాక్టర్ లక్ష్మణ్ ఉప సర్పంచ్.నరేశ్ సర్పంచ్ మూడు దండ్ల వెంకట్రామ్.నరేశ్ ఎంపీటీసీ మాజీ వద్ది కుమార్ లక్కీ సాయి.కుమార్.జైపాల్ .ఆర్గనైజర్ మరియయూత్ అధ్యక్షుడు జట్టు సభ్యులు మరియు తండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

**చిట్యాల, మార్చి 28, ప్రభాతవార్త**



వేసవి కాలంలో పెరుగుతున్న ఎండలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ పరీక్ష సమయంలో విద్యార్థులు విద్యతో పాటు ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని ఎంఈఓ సైదా నాయక్ సూచించారు. విద్యార్థుల క్షేమాన్ని ఆశిస్తూ కార్యక్రమం చేపట్టిన ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మేడి హరికృష్ణ ను అభి నందించారు. ఈ కార్యక్రమంలో నర్రా బిక్షం రెడ్డి, గడగోజు ఎల్లాచారి, శేఖర్, వల్లకీర్తి మధు, సిరివంగి ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

## రామస్వామి మృతి పట్ల సంతాపం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చ్ 28**



మండలంలోని ఏనుగులదోరి గ్రామానికి చెందిన మందుల రామస్వామి అనా రోగ్యంతో అకాల మరణం చెందారు. నల్గొండ జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి శనివారం అయన మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సాను భూతిని తెలిపి ఓదార్చారు. వారి కుటుంబానికి ఆయన మరణం తీరని లోటు అని అన్నారు. వారి వెంట మహేశ్వరం కృష్ణ, చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్లా బాలకృష్ణ, నార్కెట్పల్లి మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, ఎనుగులదోరి మాజీ సర్పంచ్ ఉమామహేశ్వర సతీష్ తదితరులు ఉన్నారు.

# మదర్ డైరీ ముందు పాడి రైతుల ఆందోళన

**5 నెలల బకాయిల చెల్లింపుల కోసం పాల కేంద్రం వద్ద ధర్నా**

**వెంటనే బిల్లులు విడుదల చేయాలని డిమాండ్**

**మోత్కూర్, మార్చి 28 ప్రభాత వార్త:**

మోత్కూర్ మున్సిపాలిటీలోని మదర్ డైరీ పాల కేంద్రం వద్ద, మూషిపట్ల గ్రామానికి చెందిన పాడి రైతులు శనివారం ఆందోళనకు దిగారు. పాల కేంద్రం ముందు గేట్లు మూసి ధర్నా నిర్వహించిన రైతులు, గ్రామాల నుంచి పాలు తీసుకువచ్చే వాహనాలను గేటు వద్దే నిలిపివేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ పాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మోత్కూర్ పాల కేంద్రంలోని అధికారులు బిల్లుల చెల్లింపులో నిరక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. గత ఆరు నెలలుగా బిల్లులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక గ్రామానికే సంబంధించిన పది బిల్లులకు సుమారు రూ.8 లక్షల వరకు బకాయిలు ఉన్నాయని తెలిపారు. బిల్లుల కోసం పలుమార్లు అధికారులను సంప్రదించినప్పటికీ ఎటువంటి ఫలితం లేకపోయిందని రైతులు పేర్కొన్నారు. బిల్లులు అందకపోవడంతో పాడి పశువులకు సరైన మేత అందించలేకపోతున్నామని, దాంతో పాల ఉత్పత్తి కూడా తగ్గిందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు



తీవ్రమవుతున్న నేపథ్యంలో తక్షణమే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై మోత్కూర్ బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వరం స్పందిస్తూ, పది బిల్లులు పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవమేనని తెలిపారు. మోత్కూర్ మదర్ డైరీ పరిధిలోని 50 గ్రామాలకు కలిపి రూ.1.25 కోట్ల బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బకాయిలను మార్చి 31 నుంచి విడతల వారీగా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పైళ్ల వెంకరెడ్డి, తండా వీరస్వామి, కొణతం సుదర్శన్ రెడ్డి, కే. రంగారెడ్డి, బి. ఆంజనేయులు, ఎం. శ్రీశైలం, నోముల శేఖర్, పైల నర్సిరెడ్డి, కే. యాదగిరి పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**రామన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త**

సమాజంలో యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, బంగారు జీవితాన్ని విద్య వైపు మళ్ళించాలని శ్రీ హిందూ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పనకంటి భాస్కరరావు, రామన్నపేట ఎక్సైజ్ సి.ఐ ఆర్ .బాలాజీ నాయక్ లు సూచించారు. శనివారం యాంటీ డ్రగ్స్ పై ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ హిందూ కళాశాల లో నిర్వహించిన సెమినార్లో వారు పాల్గొని మాట్లాడారు. విద్యా చాలా గొప్పదని, ఈ ప్రపంచాన్ని కేవలం విద్య ద్వారా మాత్రమే జయించవచ్చని వారు తెలిపారు. నేటి పరిస్థితుల్లో విద్యకు మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని, మద్యపానం ధూమపానానికి యువత దూరంగా ఉండాలని క్షణికా విషయంలో యువత తెలిసి తెలియని వయసులో డ్రగ్స్ కు అలవాటు పడి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకుంటూ తల్లిదండ్రుల ఆశయాలకు విరుద్ధంగా ఎవ్వరూ కూడా వారు హితవు




పలికారు. అలాగే డ్రగ్స్ నిర్మూలించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బండారు శ్రీదేవి, ఎక్సైజ్ ఎస్.ఐ డి.శివకృష్ణ, ఎన్ శంకర్, అనిల్, కృష్ణ, వెంకటేష్, సోని, కళాశాల అధ్యాపకులు వెంకటరమణారెడ్డి, లింగస్వామి, కళ్యాణి, వెన్నెల, సునీల్ తదితరులు పాల్గొన్నారు

## సదరం సేవలను సమర్ధవంతంగా అమలు చేయాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



జిల్లాలో సదరం సేవల అమలు వేగవంతం చేయాలని సెర్ప్ సీఈఓ దివ్య స్పష్టం చేశారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సదరం కేసులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అలాగే యూనిక్ డిసేబిలిటీ ఐడెంటిటీ కార్డు (యూడీఐడీ) దరఖాస్తులను ఆలస్యం లేకుండా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు మాట్లాడుతూ, సదరం సేవల అమలులో ఎలాంటి నిరక్ష్యం సహించబోమని హెచ్చరించారు. పెండింగ్ కేసులను వెంటనే క్లియర్ చేయడంతో పాటు, కొత్తగా వచ్చే దరఖాస్తులను సకాలంలో నమోదు చేసి వికలాంగత ధృవపత్రాలు జారీ చేయాలని



ఆదేశించారు. రెన్యువల్ దరఖాస్తులను కూడా ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించి ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించాలన్నారు. యూడీఐడీ కార్డులను లబ్ధిదారులకు త్వరితగతిన అందజేసి, సంబంధిత వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, పోగొట్టుకున్న లేదా సరెండర్ చేసిన కార్డుల స్థానంలో కొత్త కార్డులు త్వరగా జారీ చేయాలని ఆదేశించారు. ఎన్పెచ్సీ, వికలాంగులు, స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో యూడీఐడీ కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే కార్డులు జారీ చేయాలని తెలిపారు. జిల్లాలో నిర్వహించే సదరం క్యాంపులకు సంబంధించి ఈ నెల స్లాట్లు ఇప్పటికే విడుదలయ్యాయని డీఆర్డీవో నాగిరెడ్డి తెలిపారు. లబ్ధిదారులు క్యాంపులకు సకాలంలో హాజరు కావడానికి ముందుగానే ఫోన్ కాల్స్, సందేశాల ద్వారా సమాచారం అందించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ కిరణ్, ఏపీవో పెన్షన్ సుమన్, సంబంధిత శాఖల అధికారులు , సదరం సిబ్బంది పాల్గొన్నారు




## వీధి కుక్కల దాడిలో కంటిచూపు కోల్పోయిన బాలుడికి ఆదుకుంటాం

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**భువనగిరి రూరల్ మార్చి 28 ప్రభాతవార్త**



భువనగిరి పట్టణంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి, దురదృష్టవశాత్తూ కంటిచూపును కోల్పోయిన ప్రియాంష్ ఆదుకుంటామని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన బాలుడి కుటుంబ సభ్యులను కలిసి ప్రియాంష్ ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి బాలుడి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, బీబీనగర్ ఎయిమ్స్ (తి॥లీలీ) ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా చర్చించారు. ప్రియాంష్‌కు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మెరుగైన, అత్యాధునిక వైద్య చికిత్స అందించాలని కోరారు.

## కుక్కల దాడిలో కంటిచూపు కోల్పోవడం బాధాకరం

**మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి**

**భువనగిరి రూరల్ మార్చి 28 ప్రభాతవార్త**



భువనగిరి పట్టణంలో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడ్డ ప్రియాంష్ కంటిచూపు కోల్పోవడం బాధాకరమని భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి తల్లిదండ్రులతో మాట్లాడారు. వైద్యులతో మాట్లాడి బాలుడి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేయకుండా ప్రమాదం జరగకుండా చూడాలని ఇప్పటికైనా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## జనగణన 2027ను పారదర్శకంగా సమగ్రంగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

జనగణన 2027 ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు తెలిపారు. భవిష్యత్ ప్రణాళికలు, సంక్షేమ పథకాల అమలు, వనరుల కేటాయింపులో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జనగణన-2027 ఫేజ్-1 గృహాల గణనకు సంబంధించిన క్షేత్రస్థాయి శిక్షకుల (ఫీల్డ్ ట్రైనర్స్) శిక్షణ కార్యక్రమం నిర్వహించగా, అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 11 నుంచి ప్రారంభమయ్యే గృహాల గణన ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా, సమగ్రంగా నమోదు చేయడం ద్వారా నిజమైన గణాంకాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. గణనలో చిన్న పొరపాటు కూడా భవిష్యత్ విధానాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరించారు. గణన ప్రక్రియలో ఆధునిక సాంకేతికత వినియోగంపై కూడా ఆయన దృష్టి సారించారు. డిజిటల్ పద్ధతుల్లో డేటా నమోదు, భద్రతా ప్రమాణాలు పాటించడం, సమాచారం గోప్యతను కాపాడడం వంటి అంశాలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ప్రజలతో సౌహార్దంగా వ్యవహరించి, సరైన సమాచారం సేకరించే విధంగా పనిచేయాలని తెలిపారు. ప్రజలకు జనగణన ప్రాముఖ్యతను వివరించి, సహకారం పొందడం కూడా ముఖ్యమని చెప్పారు. శిక్షణ కార్యక్రమంలో ఫీల్డ్ ట్రైనర్స్‌కు గృహాల గణన విధానం, ప్రశ్నావళి నిర్వహణ, డేటా నమోదు పద్ధతులు, సందేహ నివృత్తి వంటి అంశాలపై వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. ప్రతి శిక్షకుడు తమ పరిధిలోని సిబ్బందికి సమగ్రంగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిల్లా స్థాయిలో గణన కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. గణనలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా నిరంతరం సమీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనగణన అధికారి వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు, ఫీల్డ్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు



## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాలు

**మిర్యాలగూడ, మార్చి 28. ప్రభాతవార్త:.**

గ్రామ పంచాయతీ వార్డు సభ్యులుగా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన తాము పాలకమండలిలో గ్రామపంచాయతీ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు తదితర పలు అంశాలపై అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణా కార్యక్రమాలు శనివారం ముగిసినట్లు మిర్యాలగూడ ఎంపీడీవో ఎం.శేషగిరి శర్మ తెలిపారు. మండలంలోని 46 గ్రామపంచాయతీలలో గల 394 మంది వార్డు సభ్యులను రెండు బ్యాచ్ లు గా విభజించి మండల పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో శిక్షకులు టి.సతీష్, మురళీమోహన్, దుర్గయ్య లు గత ఐదు రోజులుగా పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించడంతోపాటు వార్డు సభ్యుల బాధ్యతలు, విధులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సమన్వయ సహకారంతో గ్రామపంచాయతీ సమావేశాల నిర్వహణ, హాజరు, కోరం, తీర్మానాల అమలు, ప్రభుత్వ పథకాల అమలు,గ్రామసభల నిర్వహణ అందులో వారి పాత్ర, పారిశుధ్యం



వనమహోత్సాహం వీ ధి దీపాల నిర్వహణ, అభివృద్ధి ప్రణాళికల తయారీ పంచాయతీరాజ్ చట్టం 2018 తదితర పలు అం శములను శిక్షణ ద్వారా డివిజనల్ పంచాయతీ అధికారి మైనేని రాఘవరావు, ఎంపీఓ మాతంగి రమేష్ తదితరులు వివరించినట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమం తమకెంతో ఉపయోగపడ్డాయని గ్రామపంచాయతీ పాలనపై తమకు అవగాహన కలిగినట్లు పలువురు వార్డు సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు పి కరుణాకర్ రావు, టైపిస్ట్ ఫిరోజ్, సిబ్బంది నారాయణ దాస్ మణికంఠ, మోనిక, పృథ్వీ, చారి తదితరులు పాల్గొన్నారు

# అంగన్ వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**మిర్యాలగూడ, మార్చి 28. ప్రభాతవార్త:.**

చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికలకు వివిధ రకాల సేవలు అందిస్తున్న సమగ్ర శిశు అభివృద్ధి పథకం( ఐసిడిఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంగన్ వాడి కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వై జర్ చిలిపిరెడ్డి పద్మ అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు సిడిపిఓ రేఖల మమత ఆదేశాల మేరకు శనివారం సీతారాంపురం సెక్టర్ పరిధిలోని నందిపాడు 2 అంగన్వాడి కేంద్రం నందు ప్రతి నెల 4వ శనివారం నిర్వహించే ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్( ఈసీసీ ఈ ) డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నుండి ఆరు ఏళ్ల వయసున్న చిన్నారులకు అందిస్తున్న ప్రీ స్కూల్ విద్యను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అందిస్తూ పిల్లల మానసిక,శారీరక ఎదుగుదలకు దోహదపడే విధంగా ఆట,పాట, కథ, సృజనాత్మకత పద్ధతులు ఉపయోగించి బోధించడం జరుగుతుందన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో ప్రీ స్కూల్ ద్వారా పిల్లలకు ఆహారము, టీకాలు,



ప్రాథమిక విద్య అందిస్తూ వారిని ప్రాథమిక పాఠశాల విద్యకు సిద్ధం చేసేందుకు దోహదపడుతుందన్నారు. చిన్నారులకు తమ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను తల్లులకు వివరించుకుంటూ కొత్యాలను తల్లుల ముందు పిల్లలచే ప్రదర్శించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ వి.శేషు మణి, సహాయకురాలు కరుణ, రిసోర్స్ పర్సన్స్ సరిత, ప్రసన్నలక్ష్మి ్మ తదితరులున్నారు

## లోక్ ఆదాలత్ లో 285 కేసులు పరిష్కారం

పెండింగ్ కేసులు లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలి

ఎడిజె చంద్రశేఖర్ రావు

**మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త**

సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టుల్లో దీర్ఘ కాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులను లోక్ అదాలత్ లో ఫిర్యాది దారులు, కక్షి దారులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని మిర్యాలగూడ ఐదవ అదనపు జిల్లా జడ్జి కెవి.చంద్రశేఖర్ రావు అన్నారు. శనివారం స్థానిక కోర్ధుల సముదాయ ఆవరణలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా కోర్టుల్లో ఉన్న కేసులను ఇరువర్గాలు కూర్చుని మాట్లాడుకోవాలన్నారు. ప్రతి రోజు కోర్టుల్లో లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.. అనంతరం రోడ్డు ప్రమాదం కేసులో పది లక్షల పరిహారం కోసం కేసు వేసిన వ్యక్తి ఐదు లక్షలకు రాజీపడి అదనపు జిల్లా జడ్జి నుండి అవార్డు తీసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన లోక్ ఆదాలత్ లో ఐదో, అదనపు జిల్లా జడ్జి కోర్టులో ఎంవి యాక్ట్ క్రింద 4 కేసులు పరిష్కరించి రూ. 35.6లక్షలు పరిహారం చెల్లించేలా




ఆదేశాలు, సబ్ కోర్టులో 2ఓఎస్ లకు రూ.6.66లక్షలు చెల్లించేలా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 18 క్రిమినల్, 8 ఎల్ఎ (ఐపిసి), ప్రథమ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 18 క్రిమినల్, 10 సీసీ ఐపీసీ, ఆర్థిక లావాదేవీల29, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో క్రిమినల్ 18,సీసీ ఐపీసీ 10, పరిహారం 19కేసులు పరిష్కరించారు. అదాలత్ లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.పవన్ కుమార్, ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. లావణ్యారాణి, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.అరుణ్ తేజ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నేతి సత్యనారాయణ, ఎ.భూపతిరెడ్డి, న్యాయవాదులు ఎండి.ఇబ్రహీం, కొంక వెంకన్న, ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు ఎం. నాగభూషణరావు, జె.సోమనర్సయ్య, రూరల్ ఎస్ఐ ఎం.లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

## వైభవంగా మహాలక్ష్మి యాగ పూజలు

..భూ సంపద వృద్ధికి భూ వరాహ హోమం

..ఊరంతా మైక్ లతో విస్తృత ప్రచారం ..

పెద్ద సంఖ్యలో హాజరువుతున్న భక్తులు

**మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త :**



లోక కల్యాణర్ధం శ్రీ భాష్యకార సిద్ధాంత పీఠ వ్యవస్థాపక చార్యులు శ్రీ భూషిత శ్రీశ్రీ త్రిదండి శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ స్వామి సంకల్పంతో మిర్యాలగూడ నిర్వహిస్తున్న శ్రీ మహాలక్ష్మి ్మ యాగము వైభవంగా కొనసాగుతున్నది. రెండోరోజైన శనివారం ప్రధాన యజ్ఞశాలలో యాగ పండితులు వివిధ యజ్ఞపూజలు ప్రారంభించగా కార్యక్రమానికి హాజరైన శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి భూ వరాహ హోమ పూజలో పాల్గొన్నారు. భూ సమస్యలు పరిష్కారమై భూసంపద పెరుగుటకు చేపట్టిన హోమంతో ఈ ప్రాంత రైతులు వ్యాపారులు ప్రజలకు



ఎంతో లాభం కలుగుతుందన్నారు. లోక కల్యాణర్థం పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు మైదానంలో నిర్వహిస్తున్న మహాలక్ష్మి ్మ యాగ ప్రాముఖ్యత చాటేలా నిర్వాహకులు పట్టణంలోని ప్రధాన వీదుల వెంట మైకులు ఏర్పాటు చేశారు. యజ్ఞం ప్రశస్తం గుర్తించి పట్టణ పరిసరాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తు న హా జరువుతున్నారు. పూజల అనంతరం పండిత ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాగ మహోత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, మిల్లర్స్ కోశాధికారి గందె రాము, బండారు ఆగ్రో టెక్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బండారు కుశలయ్య, రైస్ మిల్లర్స్ ఉపాధ్యక్షులు గోళ్ళ రామ శేఖర్, చీదల్ల శ్రీనివాస్ (ఆయిల్) రేపాల పురుషోత్తం రెడ్డి గూడూరు శ్రీనివాసరావు, గుంటూరు చంద్రశేఖర్, వేజండ్ల మాధవి, చిలుకల రవికుమార్, జివిడి ప్రసాద్, కారంపూడి జానకి రాఘవచార్యులు, గుడిపాటి నాగేందర్ (గురు మోహన్) తదితరులు పాల్గొన్నారు.




## ఫిట్ నెస్ ఫీజుల పెంపు ఉపసంహరించు కోవాలి

**మిర్యాలగూడ, మార్చి 28 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం మోటార్ వాహనాల ఫిట్ నెస్ సర్టిఫికెట్ రెన్యూవల్ ఫీజుల పెంపును తక్షణమే ఉపసంహరించు కోవాలని ది మిర్యాలగూడ లారీ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ ప్రాంతీయ రవాణా కార్యాలయం ఎదుట ధర్నా చేసి ఈ మేరకు కి వినతి పత్రం అందజేశారు. వెయ్యి రూపాయలు ఉన్న రెన్యూవల్ ఫీజు ఒక్కసారి గా 50 వేలకు పెంచడం అన్యాయం అన్నారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ మల్లారెడ్డి, జనరల్ సెక్రెటరీ మర్రి సురేష్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

**మాడుగులపల్లి, మార్చి 28ప్రభాతవార్త**

గ్రామాలలో నూతన సర్పం చులు పదవి చేపట్టినా, ప్రజా సమస్యలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని,పాలక వర్గం ఏర్పడి మూడు మాసాలు గడుస్తున్నా, గ్రామాలలో దోమల నివారణకు,ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని, దోమల నివారించడంలో అధికారులు, పాలకులు విఫలమవు తున్నారని, మొక్కు బడిగా ఎదో ఒక రోజు, ఒక కాలువను శుభ్రం చేసి తిరిగి అటువైపు కూడా చూడటం లేదని పారిశుధ్యం, దోమల నివారణకు తీసుకోవలసిన చర్యల విషయంలో అధికారులు మొద్దు నిద్ర వీడాలని,ఇకనైనా వేసవిలో



మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో దోమల నివారణకు ఫాగింగ్, బ్లీచింగ్ వంటి రసాయనాలను చల్లి, మలేరియా,డెంగ్యూ,వంటి వ్యాధుల నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## సజావుగా పదవతరగతి పరీక్షలు

**మాడుగులపల్లి, మార్చి 28ప్రభాతవార్త**




పదవతరగతి పబ్లిక్ పరీక్షలను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సజావుగా జరుగుతున్నట్లు మండల విద్యాధికారి సీ ఎచ్ వెంకటమ్మ తెలిపారు. శనివారం నాడు జరిగిన గణితం పరీక్షకు, మొత్తం 152 మంది విద్యార్థులకు గాను, 152 మంది హాజరైనట్లు తెలిపారు.పరీక్ష సమయం లో,ప్రభుత్వ నిబంధనలకు లోబడి, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




# ఎమ్ డి ఆర్ పాఠశాల విద్యా సేవలు ఎనలేనివి

మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్





**హుజూర్ నగర్ టౌన్, మార్చి 28, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్ట ణంలో ఎండిఆర్ పాఠశాల అంది స్తున్న విద్యా సేవలు ఎనలేనివని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీని వాస్ గౌడ్ అన్నారు. శనివారం ఎండీ ఆర్ హైస్కూల్ 17వ వార్షికో త్సవ, గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొని అయన మాట్లాడుతూ తక్కువ ఫీజులతో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యా సేవ లు అందిస్తున్న పాఠశాల యాజమా న్యాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు. పాఠశాల చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నత ఉద్యోగులుగా, వివిధ రంగాల్లో నిష్ణాతులుగా,ప్రయోజకులుగా తీర్చిదిద్దు తున్నట్లు తెలిపారు. విద్య ను లాభాపేక్షతో కాకుండా సామాజి క సేవ గా భావించి కృషి చేస్తున్నా మని తెలిపారు. 2025 2026 విద్యా సంవత్సరంలో పాఠశాల సాధించిన విజయాలను,క్రీడా పోటీల (స్పోర్ట్స్ మీట్) వివరాలను ఈ సందర్భంగా తెలియ జేశారు. అనంతరం, అకడమిక్ పరీక్షల్లో అత్యు త్తమ ప్రతిభ కన బరిచిన విద్యార్థు లకు, క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహు మతులు అందజే శారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకర్షించాయి. ఈ కార్య క్రమంలో ఎంఈఓ సైదా నాయక్ మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లి కార్జున్, కౌన్సిలర్ లు కోతి సంపత్ రెడ్డి యరగాని సుష్మ, పాఠశాల ఏవో పింగళి నర్సిరెడ్డి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 న జరిగే బ్లాక్ డే ను జయప్రదం చేయండి

హుజూర్ నగర్ టౌన్, మార్చి 28, ప్రభాత వార్త :



భారతదేశ వ్యాప్తంగా ఏప్రిల్ 1వ తేదీన జరిగే కార్మిక వర్గాల బ్లాక్ డే ను జయప్రదం చేయాలని ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం హుజూర్ నగర్ లో ఏఐటీయూసీ అనుబంధ సివిల్ సప్లై యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భారతదేశం లో ని కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కు లను కాలరస్తూ నాలుగు కోడలుగా విభజించిన కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశా రు. అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షే మ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ ఒకటో తేదీన దేశవ్యాప్తంగా జరిగే బ్లాక్ డే ని జిల్లాలో అన్ని మండల కేంద్రా ల్లో నిర్వహించాలని ఆయన కార్మిక లోకానికి పిలిపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల శ్రమతో పెట్టుబడిదారీ వర్గానికి కొమ్ముకాస్తూ వారి కష్టాన్ని దోచు కుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు పిఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే రూ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో హమాలి యూనియ న్ నాయకులు బెల్లంకొండ రామ్మూ ర్తి, పండగ వెంకన్న, జక్కుల మల్ల య్య, జెట్టి వెంకన్న పొనుగోతు గోపి, బాణా వత్ సైదులు, ఎర్ర బాలాజీ, చక్రాల వెంకన్న, బాణావత్ బిక్షం, తేజావత్ సైదులు తదితర కార్మికు లు పాల్గొన్నారు

# మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకటరెడ్డి



**నేరేడుచర్లమార్చి 28 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనె లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా శనివారం పాతనేరేడుచర్ల, విద్యా నగర్ స్మశాన వాటికల్లో పరిశుభ్ర పనులు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్నీ వార్డుల్లో సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేస్తానన్నారు. వార్డులలో కనీస అవసరాలను గుర్తించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు, ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, కమీషనర్ చెన్న బోయిన నాగరాజు, కౌన్సిలర్ రవి నాయక్. మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, నాయకులు యారవ శ్రీను, వెంకటరెడ్డి, వెంకట్రాం రెడ్డి, లీలామానుష్ రెడ్డిసిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేడు వయోజన విద్యా పరీక్ష

నేరేడుచర్లమార్చి 28 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలో అన్నీ గ్రామ పంచాయతీల్లో ఈనెల 29న వయోజన విద్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు ఏపీఎం శ్రీనివాస్ శనివారం విలేకర్లకు తెలిపారు. 15 సంవత్సరాలన నుంచి 50 సంవత్సరాల వయస్సు ఉండి పాఠశాల విద్యకు దూరమైన నిరక్షరాసులకు, వెనుకబడిన వర్గాలలకు అక్షరాస్యత, వైపుణ్యాలు, జీవనోపాధిని మెరుగుపరచడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా ఈనెల 29న నిర్వహించే పరీక్షకు మండలంలో మొత్తం వెయ్యి మంది ఈ హాజరువుతున్నందున అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్ష కొనసాగుతున్నందున సకాలంలో హాజరు కావాలని కోరారు.

# నేడు ఉచిత మెగా వైద్య శిబిరం.

మఠంపల్లి. మార్చి 28 ప్రభాతవార్త.

మై హోమ్ సిమెంట్ పరిశ్రమ ఆధ్వర్యంలో చౌటపల్లి గ్రామపంచాయతీ వారి సహకారంతో ఆదివారం గ్రామంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శనివారం పరిశ్రమ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యశోద హాస్పిటల్ ప్రముఖ వైద్యులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు మధుమేహం రక్తపోటు, గుండె, మూత్రపిండం, స్త్రీల సంబంధిత వ్యాధులకు ఎముకలు కీళ్లు, నరాలు జీర్ణకోశ వ్యాధులు మరియు చిన్న పిల్లలకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరిశ్రమ అధికారులు తెలిపారు.

# పరిశ్రమలలో ప్రమాదాలు జరుగకుండా చూడాలి

మేళ్ళచెరువు మార్చి 28 ప్రభాతవార్త:



స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ ప్రాంగణములో శనివారం జరిగిన భద్రతా ప్రమాణాల శిక్షణా సదస్సులో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీదేవి మాట్లాడుతూ పరిశ్రమలలో ప్రమాదాలు జరుగకుండా చూడాలని భద్రతా నైపుణ్యాలను వెంపొందించుకోవాలనికోరారు. భద్రతా నైపుణ్యములు జాగ్రత్తలు గురించి పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ చేసారు. పెట్రోల్ పంపులలో ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తల గురించి మాస్క్ డ్రైవ్ చేయించారు. మహాసిమెంట్లో నూతన టెక్నాలజీ గురించి ఫోటో ఎగ్జిబ్యూషన్ ప్రదర్శించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ కార్య క్రమాలలో పరిశ్రమహెడ్ నందనమూడి శ్రీనివాసరావు, వివిధ సిమెంట్ పరిశ్రమల అధికారులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. మార్చి 28 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మీ చెంచులక్ష్మీ సమేత శ్రీ లలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చ కులు పద్మనాభ చార్యులు,రామాచార్యులు,లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవెంకటేశ్వరునికి పుష్పార్చనలు, అభిషేకములు

**మేళ్ళచెరువు మార్చి 28 ప్రభాతవార్త:** స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయములో శ్రీనగర్కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాలలో శనివారం సంధర్భముగా పుష్పార్చనలు, తులసీ అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరణా భజనలు, పల్లకీసేవలు, గుడసేవలు, విశేషఅర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేదమంత్రాలతో ముగిసిన శ్రీ కోదండ రాముడి కళ్యాణ మహోత్సవం

శాంతి హోమం, చక్ర స్నానం, పవళింపు సేవ

**నేరేడుచర్ల మార్చి 28 ప్రభాతవార్త** నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో మూడు రోజులపాటు నిర్వహించిన సీతారాముల కళ్యాణం మహోత్సవం శుక్రవారం వేదమంత్రాలతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ సిద్ధంగా ముగి శాయి, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహ తేజ వేద మంత్రాల నడుమ శాంతి హోమం , అనంతరం హోమం మీద కూర్చోన్న భక్తులకు చక్ర స్నానం చేయించారు. సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊయ్యాలలో ఉంచి పవలింపు సేవ చేస్తూ మహిళల భక్తులు అల రించాయి, ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి ఆలయ ధర్మకర్తలు రాచకొండ రామచంద్రారావు, రాచకొండ మధు, రాచకొండ నాగ మాదవరావు, ఉప్పల కృపాకర్, తాటికొండ వెంకటరెడ్డి, యడవల్లి వెంకటరెడ్డి, తాటికొండ సత్యనారాయణరెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్,కత్తి సుధాకర్ రెడ్డి, పెనుముచ్చు భాస్కరరావు, చెరుపల్లి కిషోర్ , కొకండ్ల వెంకటేశ్వర్లు,వెంకట్ రెడ్డితదితరులు ఉన్నారు.



## గ్రామాభివృద్ధికి శిక్షణ అంశాలు దోహదం..



.... రాజాపేట, మార్చి 28 ప్రభాతవార్త

రాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గ్రామ పాలనపై వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం చివరి రోజున శనివారం ఎంపీడీవో కె. నాగవేణి శిక్షణ పొందిన వార్డు సభ్యులను అభినందించి వారికి ధ్రువీకరణ పత్రాలు అందించారు. ఆదర్శ గ్రామం తయారుచేయ్యడ లో వార్డు సభ్యుల క్రియాశీలక పాత్రను వారికి వివరించి తగు సలహాలు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఆవుల కిషన్, టి ఓ టి లు జమ్లా నాయక్, చక్రధర్, సంతోష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వేయడం లేదని ఆవేదన

రాజాపేట, మార్చి 28 ప్రభాతవార్త

.కలెక్టర్, ప్రభుత్వ విప్ కు మొర పెట్టుకున్నా రైతు భరోసా నిధులు తమ ఖాతాలో జమ చేయలేదని లేదని బూరుగుపల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు కొత్తకొండ బాలమణి శనివారం ఆవేదన వ్యక్తం చేశారు. బూరుగుపల్లి లో ఒక ఎకరం 10 గంటల భూమి ఉన్నదని జొన్న సాగు చేసినట్టు తెలిపారు. బి ఆర్ ఎస్ హయాంలో రైతుబంధు ప్రతిసారి వచ్చేదని ప్రస్తుతం రావడం లేదు అన్నారు. పోయినసారి రాకపోవడంతో ప్రభుత్వ విప్ ఐలయ్యకి, కలెక్టర్కు సైతం పంటవేసిన ఫోటోలు అందజేసి రైతు భరోసా నిధులు జమ చేయాలని కోరినట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు తమ పొలాన్ని సందర్శించి కచ్చితంగా ఈసారి వస్తాయని తెలిపారని ప్రస్తుతం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి రైతు భరోసా తమ ఖాతాలో జమ చేయాలని కోరారు. సాగు భూములకు రైతు భరోసానిధులు జమ చేస్తున్నప్పటికీ తమకు రాకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

తుర్కపల్లి, మార్చి 28 ప్రభాతవా ర్త



గొల్లగూడెం గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ధరావత్ రమేష్ నాయక్ ప్రారంభించారు. డాక్టర్ రామారావు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించాలని కోరారు. గ్రామంలో 138 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్టు తెలిపారు .ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఎ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర, శంషాద్దీన్, బైఫ్ ప్రవీణ్, గోపాలమిత్రలు వీరు, ప్రవీణ్ ,రైతులు పాల్గొన్నారు

## పేపర్ ప్రకటనతో స్పందించిన బకాయిదారు - మున్సిపాలిటీకి చెల్లింపు

ఆలేరు మార్చి 28 ప్రభాతవార్త :



ఆలేరు మున్సిపాలిటీలో ఆస్తి పన్ను బకాయిదారురాలు, మాజీ కోఆప్షన్ మెంబర్ బ్యుల రాణి పత్రికా ప్రకటన ద్వారా వచ్చిన సమాచారాన్ని గమనించి స్పందించారు. తన ఇంటికి సంబంధించిన రూ. 54,614/ ఆస్తి పన్ను బకాయి ఉన్నందున, తన తమ్ముడు జెస్సీ పురపాలక సంఘం కార్యాలయానికి పంపించి పూర్తి పన్ను చెల్లింపును చేయించారు. ఈ సందర్భంగా, పట్టణ ప్రజలకు అవగాహన కల్పిస్తూ పత్రికల ద్వారా సమాచారం అందించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ జగన్ మోహన్, నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



యాదగిరిగుట్ట మార్చ్ 28 (ప్రభాతవార్త ):

ఈరోజు యాదగిరిగుట్ట పట్టణంలో శనివారం ఏరైవ్ అలైవ్ కార్యక్రమం ను స్థానిక ట్రాఫిక్ పోలీసులు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వాహనదారులకు కొన్ని సూచనలు, సలహాలు చేశారు. సీట్ బెల్ట్, టూ వీలర్స్ వాహన దారులు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి క్షేమంగా వారి గమ్యం చేరుకోవా లని తెలిపారు. ఇంట్లో ఉన్న భార్య, పిల్లలను దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు.స్థానిక యాదగిరిగుట్ట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎల్లగొండ కృష్ణ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, రాజు, సైదులు విజయలక్ష్మి సలీం శ్రీధర్ వెన్నెల హనుమంతు కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో ఘనంగా స్వామివారి పట్టాభిషేకం





యాదగిరిగుట్ట మార్చ్ 28 (ప్రభాతవార్త ):

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానం ఆధీనంలోని శ్రీ బరుత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు భాగంగా శ్రీరామ పట్టాభిషేకాన్ని ఆల అర్చకులు అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామచంద్ర దివ్యమూర్తులను ఉదయం పంచామృతాలుగా అభిషే కించి పట్ట వస్త్రాలను ధరింప జేసి వివిధ రకాల పుష్ప మాలికలతో శుబాయమా నంగా అలంకారం చేశారు అనంతరం స్వామి అమ్మ వాళ్లకు ఎదురుగా హోమం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రేపు కంకణవిమోచన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆలయ అర్చకులు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహమూర్తి అర్చకులు నరసింహమూర్తి సత్యనారాయణ శర్మ సిద్ధాంతి నాగరాజు శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలి....



.. రాజాపేట మార్చి 28 ప్రభాతవార్తా

జపేట మండల కేంద్రంలో ప్రభుత్వ గుర్తింపు లేకుండా అనేక ప్రైవేట్ ఆస్పత్రులు యదేచ్ఛగా ప్రజలకు వైద్యం చేస్తున్నారని ప్రజల వద్ద నుండి వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని వెంటనే ప్రభుత్వ గుర్తింపు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఇంటింటికి సిపిఎం కార్యక్రమం కురారం సింగారం రాజపేట గ్రామాల్లో నిర్వహించి అనంతరం మాట్లాడుతూ రాజపేట మండల కేంద్రంలో దాదాపు పదికి పైగా ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్నారని ప్రజల వద్ద నుండి వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారని కనీసం ఆసుపత్రులకు ఉండవలసిన కనీస వసతులు కూడా అందులో లేవని హాస్పటల్ పేరు సూచించే బోర్డులు కూడా లేవని వారు అన్నారు. ఆర్.ఎం.పి జీఎంపీ లుగా అబద్ధపు సర్టిఫికెట్లు పెట్టి ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారని వారు అన్నారు. ఇలాంటి ప్రభుత్వ గుర్తింపు లేని ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారి చూసి చూడనట్లుగా వ్యవహరించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి రాజపేట మండల కేంద్రంలో ప్రభుత్వ గుర్తింపు లేని ప్రైవేట్ ఆస్పత్రులపై ప్రత్యేక నిఘా పెట్టి వాటి గుర్తింపును రద్దుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు మండల కార్యదర్శి కటికల రామచంద్రం, జానీ, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కరపత్రం ఆవిష్కరణ



రాజాపేట మార్చి 28 ప్రభాతవార్త

రాజపేట మండలం బొందుగు ల గ్రామంలో తెలంగాణ దళితుల హక్కుల పోరాటాల సమితి (డి .హెచ్ .పి .ఎస్ ) ముక్క లక్ష్మీ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులు సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం , డిహెచ్ పిఎస్ జిల్లా కమిటీ సభ్యురాలు ఇంజ హేమలత సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ్య పాల్గొన్నారు. డి హెచ్ పి ఎస్ బొదుగుల గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. డిహెచ్పిఎస్ అధ్యక్షులు కొమ్ము స్వరూప ఉపాధ్యక్షులు కొత్త చంద్రకళ కార్యదర్శి గొల్లూరు లక్ష్మి సహాయ కార్యదర్శి కొమ్ము నాగరాజు కోశాధికారి గొల్లూరు కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ దళితుల హక్కులపై పోరాటాలు నిర్వహించాలని ఈనెల 31 తేదీన మోత్కూర్ లో జరిగే డిహెచ్పిఎస్ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని అధిక సంఖ్యలో దళితులు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దళితులు, గ్రామ శాఖ కార్యదర్శి గొల్లూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య



మోటకొండూర్, మార్చి 28, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువమంది విద్యా ర్థులను చేర్పించాలన్న లక్ష్యంతో మండల విద్యాశాఖ అధికారులు చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని,ప్రాథమిక పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మండల కేంద్రంలో శనివారం బడి బాట నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లల సర్వే నిర్వహించడంతో పాటు,ప్రతి విద్యార్థికి మంచి చదువు,దుస్తు లు,పుస్తకాలు,మధ్యాహ్నా భోజనం అందిస్తున్నామని వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల పై తల్లిదండ్రులకు వివరించారు.బాలబాలికలకు చదువు చెప్పే బాధ్యత తమదని తమ పాఠశాలకు పిల్లలను పంపించి వేలాది రూపాయల ఫీజులను ఆదా చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ కేతిరెడ్డి రఘురామ్ రెడ్డి, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కలకోట రాజ గోపాల్,రమాదేవి, శ్రవణ్ కుమార్, గండమల్ల విశ్వరూపం, కటుకూరి రమేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అలరించిన చిందు యక్షగానం

యాదగిరిగుట్ట మార్చి 28 (ప్రభాతవార్త)



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రతిశని ఆదివారాల లో అధికారులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో శనివారం జనగామ గ్రామానికి చెందిన పిల్లుట్ల గోవర్ధన్ బృందము చేసిన చెంచులక్ష్మి చిందు యక్షగానం స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చిన భక్తులను ఎంతో అలరించింది. గీతాలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయని అధికారులు తెలిపారు.

## తిరుమలగిరి పురపాలక సంఘం 202627 బడ్జెట్‌కు ఏకగ్రీవ ఆమోదం

**తిరుమలగిరి మార్చి 28 ప్రభాతవార్త.**

తిరుమలగిరి పురపాలక సంఘం కార్యాలయంలో 2026 2027 బడ్జెట్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో 20262027 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం నుండి వచ్చే వివిధ గ్రాంట్లు, మున్సిపల్ ఆదాయం కలుపుకొని మొత్తం రూ.29 కోట్ల 20 లక్షల రూపాయలు ఆదాయంగా అంచనా వేశారు. అదేవిధంగా, అంచనా ఖర్చులు కూడా రూ. 29.20 కోట్లుగా నిర్ణయిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు పాలకవర్గం ఏకగ్రీవంగా పరిపాలన ఆమోదం తెలిపింది. పట్టణ అభివృద్ధి, ప్రజల అవసరాలే లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు చైర్‌పర్సన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. అవసరాల నిమిత్తం కోసం బడ్జెట్ ఏర్పాటు చేశామని మరల అవకాశం ఉన్నప్పుడు పతల అభివృద్ధి ముఖ్యంగా పంచస్తామని ఆయన అన్నారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు మరియు తసీల్దార్ హరిప్రసాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఏముజు గోవిందమ్మ రవీందర్ మరియు కౌన్సిల్ సభ్యుల ఒకటో వాడు



పనికిరా లక్ష్మి ్మ రెండో వార్డు జక్కుల రమేష్ మూడోవాడు కారుపోతుల సోమాలక్ష్మి ్మ నాలుగో అవార్డు బత్తుల శకుంతల ఐదో వార్డు తిరుమలే యాదగిరి ఆరవ వార్డు కేసిడి కవిత వెంకటరెడ్డి ఏడో వాడు బత్తుల శ్రీనివాస్ 8వ వార్డు చిలుక వెన్నెల అంజి 9వ వార్డు కన్నబోయిన మల్లయ్య పదో వార్డు భూకేయాకు 12వ వార్డు కందుకూరి గీత బాబు 13వ వార్డు సంకేపల్లి జ్యోతి నరత్తమరెడ్డి 15వ వార్డు పత్తేపురం త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ఇంటింటికి సిపిఐసిపిఐ

**జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపు**




**తిరుమలగిరి మార్చి 28 ప్రభాతవార్త**

సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించడానికి రాష్ట్రవ్యాప్తంగా ఏప్రిల్ 1 నుండి 10 వరకు నిర్వహించే ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి ప్రజా విరాళాలు అందించాలని ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లంల యాదగిరి అధ్యక్షతన జరిగిన సిపిఐ పార్టీ సూర్యాపేట, తుంగతుర్తి నియోజవర్గ స్థాయి, జిల్లా కౌన్సిల్, ప్రజా సంఘాల బాధ్యుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఎన్నికల వాగ్దానాలు అమలు చేసే దాంట్లో వైఫల్యాలు జరుగుతున్నాయని వాటిని అమలు చేసే వరకు ప్రజల వెంట ఉండి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని వారి సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పార్టీ రాష్ట్రంలో సిద్ధంగా ఉందని అన్నారు. ఇకనుంచి సూర్యాపేట జిల్లా ఉన్న గ్రామాలలో గ్రామపంచాయతీ మరియు మున్సిపాలిటీలలో వార్డులలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తుందని వారన్నారు ఇంటి స్థలాలు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం భూముల్లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్, గుగులోతు రాజార్నా, పెంద్ర కృష్ణ, తిరుమలగిరి మండల కార్యదర్శి కార్యదర్శి ఎస్కె ఫయాజ్, నీలా శ్రీనివాస్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూర సైదులు, ఎడెల్లి శ్రీకాంత్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జంపాల మల్లయ్య, నియోజవర్గ మహిళ సంఘం అధ్యక్షురాలు దేశ గాని హేమలత తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు వాహనాలు నడపడం ప్రమాదం

**నూతనకల్.. మార్చి 28 ప్రభాతవార్త**

..పిల్లలు వాహనాలు నడపడంతో పాటు, ఎక్కువమంది వాహనాల పై ప్రయాణం చేయడం ప్రమాదకరమని ఎస్సై నాగరాజు అన్నారు.శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రయాణ సమయంలో ప్రతిఒక్కరూ సురక్షి తంగా గమ్యం చేరడం లక్ష ్యంగా రాష్ట్ర పోలీసు శాఖ, రోడ్డు భద్రత అరైవ్ అలైవ్ ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు.హెల్మెట్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్ ప్రమాదం, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదమని అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని, ద్విచక్ర వాహనంపై కూర్చునే వారు కూడా కచ్చితంగా హెల్మెట్ ధరించాలని అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహా ఐపీఎస్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత హెల్మెట్ వినియోగం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రతి పౌరుడు ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాల



పట్ల,సురక్షి త ప్రయాణం పట్ల,రహదారుల వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు.ప్రతి ప్రయాణం సురక్షి త గమ్యం చేరడమే లక్ష ్యంగా పోలీస్ శాఖ ప్రజలకు రోడ్డు నియమాల పట్ల, జాగ్రత్తల పట్ల విస్తృతంగా అవగాహన కల్పిస్తుందని ప్రజలు వాహనదారులు గమనించాలని కోరారు.వాహనదారులు వాహనాలు నిదానంగా నడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,

## చలివేంద్రం ఏర్పాటు హర్షనీయం

**మోతె, మార్చి 28 ప్రభాతవార్త**



వేసవి కాలంలో బాటసారుల దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షనీయమని సర్పంచ్ అనురాధ, కార్యదర్శి రవీందర్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ ఎదుట సూర్యాపేటఖమ్మం ప్రధాన రహదారి వెంబడి చలివేంద్రాన్ని ప్రారంభించారు. మాజీ సర్పంచ్ సురకంటి లింగారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమార్తె బొక్క పద్మజ స్వంత ఖర్చులతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆమె సేవా భావాన్ని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొక్క చంద్రారెడ్డి, కట్ట వెంకటరెడ్డి, వార్డ్ సభ్యుడు నవీన్, సామ పద్మ, వి. గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హక్కుల కోసం అసెంబ్లీ ముట్టడి

**జాజిరెడ్డిగూడెం, మార్చి 28 (ప్రభాతవార్త):**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో పేర్కొన్న ఉద్యమకారులకు 250 గజాల స్థలం, రూ.25 వేల పింఛన్, గుర్తింపు కార్డు వంటి హామీలను అమలు చేయాలని కోరుతూ మలి దశ తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంక్షేమ సంఘం అధ్యక్షుడు సామ అంజిరెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు లింగంపల్లి రమణయ్య, పలాస సోమయ్య, సాయి, పొన్నం యాకయ్య, మచ్చ సోమనారి, కొత్తగట్టు యాకయ్య, పురుషోత్తం, సోమయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## రైతులు తమ పశువులకుగాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరి

**తుంగతుర్తి . మార్చి 28.ప్రభాతవార్త.**



తమపశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలని జిల్లా పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ బి వెంకన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరుగుతున్న జాతీయ పశు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండల కేంద్రంలో ఉన్న 1000 పశువులకు గాను 802 పశువులకు టీకాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయ సంచాలకులు డాక్టర్ బి రవి ప్రసాద్ ,రవి గోపాల మిత్రులు లింగయ్య, శ్రీను ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ వినియోగం తప్పనిసరి



**నాగారం మార్చ్ 28 ప్రభాతవార్త.**

వాహనదారులకు హెల్మెట్ వినియోగం తప్పనిసరి అని మండల ఎస్సై చిరంజీవి అన్నారు శనివారం నాగారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత అరేయ్ అలైవు అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని దానివలన అనుకోని రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందుతారని సూచించారు వాహనం నడిపేటప్పుడు నిదానంగా నడిపి సురక్షి తమైన గమ్యాన్ని చేరడమే పోలీస్ శాఖ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భోజనం ప్లేట్స్ అందజేత.

**.నూతనకల్.. మార్చి 28 ప్రభాతవార్త**



..మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మండల కేంద్రానికి చెందిన నవిల ఉపేందర్ పుట్టినరోజు సందర్భంగా అశోక చక్రవర్తి ఫౌండేషన్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం భోజనం ప్లేట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అశోక్ యాదవ్ మాట్లాడుతూ ఉపేందర్ పుట్టినరోజు సందర్భంగా వారి సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్నం అందజేసే భోజనానికి కావలసిన ప్లేట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనంతల కళావతి, ఉపాధ్యాయులు శ్రీరామ మాధవి,యాసజ్యోతి,సామ సవేందర్ రెడ్డి,ఫౌండేషన్ సభ్యులు గుండా శరత్,ఇటికాల మహేష్ గౌడ్,వల్లపు మధుసూదన్,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

మున్సిపల్ చైర్మన్ ముగుదాల పావని రమేష్ గౌడ్

చౌటుప్పల్, మార్చి 28 (ప్రభాతవార్తా

మున్సిపాలిటీ అన్ని రంగాల్లో నగరానికి దీటుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పావని అధ్యక్షతన వార్షిక బడ్జెట్ ఆమోదం కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 202627 వార్షిక సంవత్సరానికి గాను 54.75 కోట్ల బడ్జెట్ కు కౌన్సిల్ సమావేశం ఆమోదం పొందింది. ఈ సందర్భంగా పట్టణంలో ప్రధానంగా నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు సమీక్షించారు. మిషన్ అమృత్ ప్రాజెక్టు కింద చేపట్టిన వాటర్ ట్యాంకుల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి మంచినీటి సదుపాయాన్ని కల్పించాలని కౌన్సిలర్లు చైర్పర్సన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద కేటాయించిన బడ్జెట్ ను ప్రజా మరుగుదొడ్ల నిర్మాణానికి, పట్టణ పారిశుద్ధ్య మెరుగుపరచడం కోసం వినియోగించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ పావని మాట్లాడుతూ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయడం కోసం అధిక నిధులను మంజూరు చేయించడానికి తమ వంతు కృషి చేస్తామని



తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు కోసం రాకేష్ రెడ్డి, పోలేపల్లి లక్ష్మి, పల్లె లావణ్య, ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్, ఆలయ శ్రీలత, కాసర్ల మంజుల, బద్రి గాలయ్య, దేప రమ్య, పాక చిరంజీవి, బత్తుల వాణి విప్లవ్ గౌడ్, ఉడుగు జ్యోతి రమేష్ గౌడ్, బత్తుల జయమ్మ, చింతల ఉమామహేశ్వరి, బుద్ధ సురేష్, పిల్లలమర్రి మధుసూదన్, ఎండి హన్ను, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ ఓ అంజయ్య, ఏఈ నితీష్ కుమార్, రఘుపతి, సీనియర్ అకౌంటెంట్ వరలక్ష్మి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజ మార్గం

చౌటుప్పల్ మార్చ్ 28 ప్రభాతవార్తా

జీమార్గమే రాజమార్గమని చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి శిరీష అన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని చౌటుప్పల్ కోర్టులో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ శిరీష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కక్షి దారులు పాల్గొని విజయవంతం చేసినారు. చౌటుప్పల్ కోర్టులో అత్యధికంగా కేసులు పరిష్కారం చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా క్రిమినల్ కేసులు 129, బ్యాంకు17 కేసులు, ట్రాఫిక్ కేసులు 204, కేసులలు పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ సొసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, కోశాధికారి జల్లా రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి



శేఖర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, మాజీ అధ్యక్షులు ఎలమొని శ్రీనివాస్, ముత్యాల సత్తిరెడ్డి, పిట్టల బిక్షమయ్య, తాడూరి పరమేష్, మక్తల నరసింహ, బడుగు శ్రీకాంత్ , గంగాదేవి రవీందర్, ఏపీపీ ఖాజా నిజాముద్దీన్, డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి, సూపరింటెండెంట్ చంద్రిక, ఉమర్, ఖదీర్ కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీరామనవమి వేడుకలు



చౌటుప్పల్ మార్చి 28 ప్రభాతవార్తా

సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శనివారం శ్రీ శ్రీ సీతారామ చంద్రస్వామి లక్ష్మణ హనుమంతులకు చక్రస్నానంతో శ్రీరామ నవమి ఉత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ఉదయం 11 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిన్నటి రోజు కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించుకుని స్వామివారి ఉత్సవమూర్తులను శ్రీ సీత, రామ, లక్ష్మణ, హనుమంతుల విగ్రహాలను చక్రస్నానం చేయించి తిరిగి గర్భగుడి ప్రవేశం చేయడం జరిగింది. దీంతో శ్రీరామనవమి ఉత్సవం ముగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, గుజ్జుల సురేందర్ రెడ్డి, బొడిగె బాలకృష్ణ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, ఉడుగు మల్లేష్ గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ్, గుజ్జుల రవీందర్ రెడ్డి, నల్ల చంద్రశేఖర్, వేద పండితులు పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు

## వెంకిర్యాల మత్స్యకారులను ఆదుకోవాలి

బీబీనగర్, మార్చి 28 ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామ పరిధిలోగల మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. గ్రామ పరిధిలోగల పెద్ద చెరువు వద్ద చనిపోయిన చేపలతో ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 360 ఎకరాల గల పెద్ద చెరువులో గుర్రపు డెక్క ఆకు విస్తరించి ఉండడంతో చేపల వృత్తి పై ఆధారపడిన 500 కుటుంబాల మత్స్యకారులు గత రెండు నెలలుగా రోజుకు 200 మంది మత్స్యకారులు హిటాచీలు పెట్టి 50 నుంచి 60 లక్షలు అప్పు చేసి పని చేసిన ప్రయోజనం తగ్గడం లేదని అన్నారు. గుర్రపు డెక్క ఆకులు తొలగించేందుకు మత్స్యకారుల చెరువులో దిగి తొలగిస్తున్న నేపథ్యంలో ఒళ్లంతా దురదతో అనారోగ్యానికి గురించి కావడం వల్ల ఆస్పత్రుల చుట్టూ తిరగవలసి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలు పణంగా పెట్టి గుర్రపు డెక్క ఆకును ఎంత తొలగించిన మళ్లీ పుట్టుకు వచ్చి చెరువు నిండా విస్తరించడంతో చేపలతో ఆక్సిజన్ అందగా మృత్యువాతకు గురవుతున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి మత్స్యకారులను ఆదుకోవాలని కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం వెంటనే మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సర్పంచ్ శ్రీనివాస్



రామన్నపేట, మార్చి 28 ప్రభాతవార్త

మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు బైకాని నరసింహ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ శనివారం బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సహకారంతో పోగు చేసిన 37 వేల రూపాయల ఆర్థిక సహాయం నరసింహ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సిపిఎం పార్టీకి నరసింహ ఎనలేని సేవలు చేసినట్లు గుర్తు చేశారు. బాధ్యత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండిగ నాగరాజు, కంకణాల శేఖర్ రెడ్డి, గద్దం యాదగిరి, నాంపల్లి నరసింహ చారి, మేకల లింగయ్య, కల్లూరి శ్రీనివాస్, తోటకూరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ప్రశాంతంగా ఎస్ఎస్సీ పరీక్షలు

జాజిరెడ్డిగూడెం, మార్చి 28 (ప్రభాతవార్త):



జాజిరెడ్డిగూడెం మండలంలోని అన్ని పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని తహసీల్దార్ శ్రీకాంత్ తెలిపారు. శనివారం జెడ్పీహెచ్ఎస్ జాజిరెడ్డిగూడెం పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో మొత్తం 150 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## పర్సాయపల్లిలో సమభావన సంఘం భవనానికి శంకుస్థాపన

జాజిరెడ్డిగూడెం, మార్చి 28 (ప్రభాత వార్త):

మండలంలోని పర్సాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సమభావన సంఘం భవనానికి గ్రామ సర్పంచ్ బానోతు సైదులు, ఏఈ కుమారస్వామితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పి. యుగంధర్, మాజీ అధ్యక్షులు కొప్పుల భరత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గీతా సురేష్, ఉపసర్పంచ్ కొండబోయిన రామదాసు, మత్స్య శాఖ చైర్మన్ అంకిరెడ్డి లింగయ్య, వార్డు మెంబర్ సుగుణమ్మ, ఎఫ్ఏ చంద్రు, మద్ది వీరయ్య, ఆవుల అంజయ్య, వివికే లక్ష్మి, సమభావన సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులను నిలువు దోపిడీ చేస్తున్న దళారులు

రైతన్నలు దళారులను ఆశ్రయించి ధాన్యం అమ్ముతున్నారు.

ఆత్మకూర్ ఎం మార్చి 28 ప్రభాతవార్త.

ఆత్మకూర్ ఎం మండలంలో వివిధ గ్రామాల్లో రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి వరి ధాన్యం పండించి అమ్ముదామని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు దళారీ లకు ధర్మ కాంటలు ఏర్పాటుచేసి నా నిలువు దోపిడీ దారులకు అమ్ముతున్నారని బిజెపి జిల్లా నాయకుడు దయ్యాల కుమార్ ఆరోపించారు. గురువారం నాడు మండలంలో సుమారు ఐదు ధర్మ కంటలు పెట్టి దళారీ లకు రైతు లు అమ్ముతున్నారని పేర్కొన్నారు .పంటకు పెట్టుబడి పెట్టి అమ్ముకోవడానికి చేతుల డబ్బులు లేకపోవడంత ప్రభుత్వం దాని కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారి లకు తక్కువ ధరకు అమ్ముతున్నారు. చేతిలో డబ్బులు లేకపోవడంతో అమ్మవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు పెట్టిన పెట్టుబడి వస్తలేదని రైతులు మొరపెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## టి.బి. బాదితులకు జువారివారు మందులు, ఆహారము పంపిణి

**మేళ్ళచెరువు మార్చి 28 ప్రభాతవార్త:**



స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం టి.బి. క్షయవ్యాధి బాదితులకు జూవారి సిమెంట్ పరిశ్రమవారు ఉచితంగా మందులు, ఆహారము, కిట్లను అందచేసారు. ఈ కార్యక్రమా లలో పరిశ్రమ అధికారి లూగేంద్ర పిళ్ళై, డాక్టర్ తేజాసీతారామిరెడ్డి, డాక్టర్ సుధాకర్ నాయక్, రాములు, రాజేశ్, నిఖిల్తో పాటు వైద్యసిబ్బంది బాధితులు పాల్గొన్నారు.

## సహకార సంఘమునకు డ్రోన్ అందచేసిన వ్యవసాయశాఖ

**మేళ్ళచెరువు మార్చి 28 ప్రభాతవార్త:**



స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాములో శనివారం 40 రాయితీపై పురుగు మందులను పైర్లకు పిచికారీ చేసే డ్రోన్ యంత్రమును మండల వ్యవసాయ అధికారి జాకోత్ పద్మ సంఘమునకు అందచేసారు. ఈ కార్యక్రమములో సంఘ కార్యనిర్వహణాధికారి గుమ్మిత వెంకట రెడ్డితో పాటు గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**హుజూర్ నగర్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కరక్కాయల గూడెం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు పిసిసి అధికార ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు,గ్రామ సర్పంచ్ మచ్చ వెంకటేశ్వర్లు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరైన పది లక్షలతో గ్రామంలోని గిరకల బావి సెంటర్ నుండి హైస్కూల్ వరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామంలో అన్ని మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింతకుంట్ల సైదయ్య , కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగరి సత్యనారాయణ ,పంచాయతీ కార్యదర్శి గిరిజ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కస్తాల రామయ్య గారు,మాజీ ఎంపిటిసి బత్తిని మాధవరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి ప్రభాకర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బార్ కౌన్సిల్ సభ్యునికి ఘనంగా స్వాగతం పలికిన న్యాయవాదులు

**హుజూర్ నగర్ క్రైం, మార్చి 28, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేసి ఘన విజయం సాధించిన హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు టిటిడి మాజీ ధర్మకర్త సాముల రామిరెడ్డి తొలిసారిగా శనివారం హుజూర్ నగర్ కు రావడంతో న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు. ఆయన ఇంటివద్ద బ్రాహ్మణులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున న్యాయవాదులు, పుర ప్రముఖులు గజమాలలు, శాలువా, బొకే పూల దండలతో రామిరెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, పలువులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం జయప్రదం చేయాలి

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 28, ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 44 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా హుజూర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించాలని నిర్ణయించడం జరిగిం దని టిడిపి నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పేర్కొ న్నారు. శనివారం హుజూర్ నగర్ లో నిర్వహించిన టిడిపి ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజక వర్గంలోని గ్రామాల్లో, పట్టణాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం, పెద్ద ఎత్తున పార్టీ జెండాలను ఆవిష్కరించి, కేక్ కటింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వ హించాలని నియోజకవర్గ నాయకు లకు కార్యకర్తలకు పిలుపునిచ్చా రు. అలాగే హుజూర్ నగర్ పట్టణం లో ఆదివారం భారీ బైక్ ర్యాలీతో పాటు కోదాడ రోడ్డు లో, టౌన్ హాల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించడం, భారీ కేకు కటింగ్ కార్యక్రమం తో పాటు అన్నదాన



కార్యక్రమం నిర్వ హిస్తున్నామని నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అభిమానులు, సానుభూతిపరులు, నందమూరి, నారా వంశ వీరాభిమానులు అంద రూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, నాయ కులు శీతల రోషపతి, తమ్మిశెట్టి రాములు, చల్లా వంశీ, మండల పార్టీ అధ్యక్షులు కస్తాల కనకరత్నం, నంది గామ నగేష్ , గుండెబోయిన వెంకన్న యాదవ్, వెంకటరాజు తది తరులు పాల్గొన్నారు

## కార్మికుల హక్కులను పరిరక్షించాలి

### జంజనం కోటేశ్వరరావు

**గరిడేపల్లి, మార్చి 28, ప్రభాతవార్త :** చెమటోడ్చి కష్టాన్ని నమ్ముకుని పనిచేస్తున్న కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలని మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. శనివారం కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు వారి హక్కులను పరిరక్షించేందుకు ఈ నెల 30న జరిగే ధర్నాని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రమ ని నమ్ముకుని, శ్రామికుని ఆరోగ్యం గాలిలో కలిసిపోతున్న కష్టపడి పని చేస్తూ భవంతులు నిర్మానిస్తూ నిత్యం శ్రమిస్తున్న శ్రామికుని సమస్యలను పాలకులు పరిష్కరించలేకపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నానాటికి శ్రమ దోపిడీ పెరిగిపోతుందని, కార్మికుడి జీవితమంతా భవంతుల నిర్మాణంలోనే మగ్గిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఉండటానికి సరైన గూడు లేక వారి పిల్లలకు సరైన చదువు లేక శ్రామికుల జీవితాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. రాజ్యంలో



రాజులందరూ మారిన వారి జీవితాల్లో మాత్రం వెలుగును చూపలేక పోతున్నారని తెలిపారు. ఒకపక్క నిరంతరం బ్రతుకు కోసం పోరాటం చేస్తూ మరోవైపు హక్కుల కోసం పోరాటం చేయాల్సి న దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలని వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు హుస్సే న్, ప్రమీల, శాంతి, వీరమ్మ, చిన్ని, ఊర్మిళ, సాలమ్మ, ఉష,నీల తదితరులు పాల్గొన్నారు.

## సత్వర న్యాయమే లోక్ అదాలత్ లక్ష్యం

**హుజూర్ నగర్ క్రైం, మార్చి 28, ప్రభాతవార్త :**



న్యాయస్థానాలను ఆశ్రయించిన కక్షిదారులకు సత్వర న్యాయం అందించడమే లోక్ అధాలత్ ల లక్ష్యమని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్, ఆయేషా సరీన్ లు అన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో వారు కక్షిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 10,400 కేసులు పెండింగ్ లో ఉన్నాయని లోక్ అదాలత్ ల నిర్వహణమూలంగా పెండింగ్ కేసుల భారాన్ని భారీగా తగ్గించామని వారు తెలిపారు. లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ కేసులను పరిష్కరించుకోవడం ద్వారా ఇరుపక్షాలు విజయం సాధించినట్లుగా అవుతుందని అంతేకాకుండా వారి మధ్య ఉన్న శత్రు భావంతొలగిపోయి స్నేహ సంబంధాలు ఏర్పడతాయని వారు పేర్కొన్నారు . అంతేకాకుండా కోర్టుకు చెల్లించిన ఫీజును కూడా తిరిగి పొందవచ్చునన్నారు. లోక్ అదాలత్ లో ఇచ్చిన తీర్పు అంతిమమని దానిపై అప్పీల్ చేసుకునే అవకాశం కూడా లేదని న్యాయమూర్తు లు తెలిపారు. కాగా ఈ లోక్ అదావత్ లో 24 సివిల్ కేసులు, 382 క్రిమినల్ కేసులు పరిష్కరించినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి . వివిధ కేసులలో కక్షిదారులు తమ నేరాలను అంగీకరించడంతో 134200 రూపాయలను జరిమానాగా న్యాయమూర్తులు విధించారు. అలాగే వివిధ బ్యాంకులకు చెల్లించవలసిన బకాయి 460000 రూపాయలను కక్షిదారులు ఆయా బ్యాంకులకు చెల్లించారు. రోడ్ ప్రమాద బాధితులకు బీమా పైకం రు 2800000 అందించినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, కుక్కడపు బాలకృష్ణ, ఎమ్మెస్ రాఘవరావు,జక్కుల వీరయ్య, కొట్టు సురేష్, బానోతు నాగేశ్వరరావు, లతీఫ్, కమతం నాగార్జున, సతీష్, చక్రాల వెంకటేశ్వర్లు, అడవి రాముడు, సంధ్య, మీసాల అంజయ్య, చంద్రు, శంకర్, అంజయ్య, ఏజీపీ సురేష్ నాయక్, పిడమర్తి చంద్రయ్య, మద్దుల నాగేశ్వరరావు, నాగూర్ పాషా, న్యాయ సేవ అధికార సంస్థ సిబ్బంది అనిత, సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## నక్కగూడెం గ్రామంలో జోరుగా కొనసాగుతున్న ఎద్దుల పందాలు

**చింతలపాలెం (ప్రభాతవార్త) మార్చి 28:**

నక్కగూడెం గ్రామంలో సీతారాముల స్వామివారి 47వ వార్షికోత్స వ మహోత్స వం సందర్భంగా నిర్వహిస్తున్న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర స్థాయి పాల పండ్ల విభాగంలో ఎద్దుల పోటీలను శనివారం గ్రామ సర్పంచ్ గూగులోతు శ్రీను నాయక్ ప్రారంభించారు. ఈ బండ లాగుడు ప్రదర్శనను వీక్షించుటకు పరిసర ప్రాంతాల ప్రజలు రైతన్నలు అధికంగా పాల్గొని తిలకించారు. ఈ విభాగంలో 6 బహుమతులను కేటాయించారు. రైతులు బండలాగుడు ప్రదర్శనలను చూచుటకు ఆసక్తి చూపారు.. తిరుణాలలో ఎటువంటి ఇబ్బందులు కలవకుండా గ్రామ కమిటీ ఆలయ కమిటీ గ్రామ పెద్దలు ప్రత్యేక చర్యలు చేపడుతూ ఎద్దుల పందాలను నిర్వహిస్తున్నారు. అదేవిధంగా ఆంధ్ర, తెలంగాణ ఇరు రాష్ట్రాల కోలాటం పోటీలను కూడా ప్రారంభించారు. ఈ పోటీలలో 9 బహుమతులను కేటాయించారు. రాత్రి కాల సమయంలో సాంస్క ృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో ప్రజల ఆసక్తితో వీక్షించారు. ఆయా కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ తోట వీరయ్య, నాయకులు బాధికాశయ్య, మాజీ ఎంపిటిసి తోట అంజయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శంకరాచారి, గుగులోతు నాగేశ్వరరావు, లాలు, రుక్మ, బాబు, సతీష్, నరసింహ, వాసు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రాణభద్రతపై నిరక్ష్యం బాధ్యత ఎవరిది

**నిరక్ష్యమ్లే ప్రాణాలను తీస్తోంది**
**భద్రతా లోపాలే అసలు కారణాలు**
**వ్యవస్థ వైఫల్యం.. అమాయక ప్రాణాల బలి**



**మోత్కూర్ మార్చి 28 ప్రభాతవార్త;**
నిరక్ష్యం, హైవేలపై ప్రాణాలను బలి తీసుకుంటుంది. గత నాలుగు రోజుల క్రితం మోత్కూరు మండలంలో చోటుచేసుకున్న చిన్నారి మృతి ఒక కుటుంబాన్ని మాత్రమే కాదు, మొత్తం సమాజాన్ని కలచివేసిన విషాదం. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, మన వ్యవస్థల వైఫల్యానికి, మన అందరి నిరక్ష్యాన్లికి సాక్ష్యం. ప్రతిసారీ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు మన అందరిలో బాధ, ఆవేదన, ఆగ్రహం వ్యక్తమవుతాయి. కానీ కొన్ని రోజులు గడిచాక అన్నీ మామూలే అవుతాయి. ఇదే మన దురదృష్టకరం. రోడ్లు అభివృద్ధి సూచికలుగా నిలవాలి. కానీ, ఇవాళ అవే ప్రాణాలను బలి తీసుకుంటున్న మృత్యుమార్గాలుగా మారుతున్నాయి. పాలడుగు ఘటనలో బయటపడిన లోపాలు కొత్తవి కావు. స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం, గ్రామం ముందు ఉందని హెచ్చరిక బోర్డులు లేకపోవడం, పాదచారుల భద్రత కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లను డ్యామేజ్ చేయడం, ఇవి వ్యవస్థలో ఉన్న సమస్యలే. కానీ పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. ఇలాంటి సందర్భాల్లో అధికారుల అవగాహన లోపం, బాధ్యతారాహిత్యం బయటపడతాయి. ఈ సందర్భంలో అధికారులపై విమర్శలు రావడం సహజం. ప్రమాదం జరిగిన తర్వాతే స్పందించే వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తడం సమంజసం. కానీ ఇక్కడ ప్రజలకు బాధ్యతను కూడా గుర్తు చేయాల్సి ఉంది. ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం, రోడ్డుకు అడ్డుగా నడవడం, అధిక వేగంతో వాహనాలు నడపడం, గ్రామీణ ప్రాంతాల్లోనూ నిరక్ష్యంగా డ్రైవింగ్ చేయడం ఇవి ప్రమాదాలకు దారితీసే ప్రధాన అంశాలు. అసలు సమస్య ప్రమాదం జరిగిన తర్వాత హడావిడిగా చర్యలు తీసుకోవడం కాదు, ముందుగానే నివారణ చర్యలు చేపట్టడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ప్రభుత్వ బాధ్యత. కానీ మన దగ్గర పరిస్థితి ఏమిటి? ఒక ప్రాణం పోయిన తర్వాతే స్పీడ్ బ్రేకర్లు వేయడం, బోర్డులు ఏర్పాటు చేయడం, తనిఖీలు నిర్వహించడం ఇదీ మన అధికారుల తీరు. ఈ విధానం మారాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి ఘటనలు మనందరం ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుంది. ప్రాణభద్రత అనేది మన అందరి బాధ్యత. ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. అధికారులు తమ బాధ్యతను విధిగా నిర్వర్తించాలి. ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి. ఒకరి వైఫల్యాన్ని మరొకరిపై నెపం వేయడం వల్ల సమస్య పరిష్కారం కాదు. ఇకనైనా మార్పు అనివార్యం. ప్రమాదాలను కేవలం సంఖ్యలుగా కాకుండా, కుటుంబాల విషాదాలుగా చూడాలి. రోడ్డు భద్రతపై ప్రణాళికలు కాగితాలపై కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలి. నియమాలు కఠినంగా అమలు చేయాలి. పాఠశాలలు, గ్రామాలు, పట్టణాల్లో రహదారి భద్రతపై అవగాహన పెంచాలి. ప్రతి ప్రమాదం తర్వాత మేల్కొనే ఈ వ్యవస్థ, ఎప్పుడైనా ముందుగానే స్పందిస్తుందా? ఒక చిన్నారి ప్రాణం తిరిగి రాదు. కానీ అలాంటి మరిన్ని ప్రాణాలు పోకుండా ఆపడం మాత్రం మన చేతుల్లోనే ఉంది. ఇది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు, మనందరి కర్తవ్యం.

# అక్రమ డిప్యూటేషన్ లపై ఆరా తీసిన కలెక్టర్

**పూర్తిస్థాయి నివేదికను అందజేసిన జిల్లా వైద్య**
**ప్రతి సమస్యను తన దృష్టికి తీసుకురావచ్చునని సిబ్బందికి మార్గదర్శకాలు జారీ**
**వరుస కథనాలతో ప్రభాతవార్త వెలుగులోకి తెచ్చిన వివరాలన్నీ**
**వాస్తవమేనని స్పష్టం చేసిన వైద్య ఆరోగ్యశాఖ**
**ఆరోగ్యశాఖలో సమూల మార్పులకు శ్రీకారం**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో వెలుగులోకి వచ్చిన అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారం ఇప్పుడు పరిపాలనా సంస్కరణలకు దారితీస్తోంది. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖలో కొనసాగుతున్న అక్రమ డిప్యూటేషన్ల వ్యవహారాన్ని ప్రభాతవార్త వెలుగులోకి తెచ్చిన వరుస కథనాల నేపథ్యంలో స్పందించిన జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవడమే కాకుండా, వ్యవస్థలో లోపాలను సరిదిద్దే దిశగా కఠిన నిర్ణయాలు అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ సమర్పించిన నివేదికలో పలు కీలక అంశాలు బయటపడనున్నాయి. అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్లలో సిబ్బంది అసలు విధి స్థానాల్లో లేకపోవడం, అవసరమైన చోట్ల డాక్టర్లు లేకపోవడం, కొన్ని చోట్ల అధిక సిబ్బంది కేంద్రీకరణ జరగడం వంటి అసమతుల్యతలు స్పష్టంగా గుర్తించినట్లు సమాచారం. దీని వల్ల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు దెబ్బతిన్నట్టు తేలింది. ఇది ఇలా ఉండగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో గత కొన్ని సంవత్సరాలుగా కొంతమంది వైద్య సిబ్బంది డిప్యుటేషన్ ల పై కొనసాగుతున్న వాస్తవమేనని, వీటిపై పూర్తిస్థాయి నివేదికను తయారు చేయడం జరిగిందని, ఏళ్ల తరబడి నుంచి కొనసాగుతున్న డిప్యూటేషన్లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వైద్యాధికారి ప్రభాతవార్తతో వివరించారు. డిప్యూటేషన్లపై స్పష్టమైన విధానం...ఇకపై డిప్యూటేషన్లు పూర్తిగా పారదర్శక విధానంలోనే కొనసాగాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే, ఉన్నతాధికారుల అనుమతితో, పరిమిత కాలానికి మాత్రమే డిప్యూటేషన్ ఇవ్వాలని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఇప్పటి వరకు అనధికారికంగా కొనసాగుతున్న అన్ని డిప్యూటేషన్లను దశలవారీగా రద్దు చేసి, సిబ్బందిని వారి అసలు పోస్టింగ్‌లకు పంపించే ప్రక్రియ ప్రారంభమైంది. హాజరు, పనితీరుపై కట్టుదిట్టమైన నిఘాసిబ్బంది హాజరు వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేయడానికి బయోమెట్రిక్ విధానాన్ని కచ్చితంగా అమలు చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రతి కేంద్రంలో రోజువారీ హాజరు వివరాలను ఉన్నతాధికారులు ఆన్‌లైన్ ద్వారా పర్యవేక్షించే విధంగా చర్యలు చేపడుతున్నారు. అనుమతి లేకుండా గైర్హాజరు అయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## డిప్యూటేషన్లపై స్పష్టమైన విధానం

.ఇకపై డిప్యూటేషన్లు పూర్తిగా పారదర్శక విధానంలోనే కొనసాగాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే, ఉన్నతాధికారుల అనుమతితో, పరిమిత కాలానికి మాత్రమే డిప్యూటేషన్ ఇవ్వాలని స్పష్టం చేసినట్లు తెలిసింది .ఇప్పటి వరకు అనధికారికంగా కొనసాగుతున్న అన్ని డిప్యూటేషన్లను దశలవారీగా రద్దు చేసి, సిబ్బందిని వారి అసలు పోస్టింగ్‌లకు పంపించే ప్రక్రియ ప్రారంభమైంది. హాజరు, పనితీరుపై కట్టుదిట్టమైన నిఘాసిబ్బంది హాజరు వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేయడానికి



బయోమెట్రిక్ విధానాన్ని కచ్చితంగా అమలు చేసే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రతి కేంద్రంలో రోజువారీ హాజరు వివరాలను ఉన్నతాధికారులు ఆన్‌లైన్ ద్వారా పర్యవేక్షించే విధంగా చర్యలు చేపడుతున్నారు. అనుమతి లేకుండా గైర్హాజరు అయ్యే వారిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## ఆరోగ్య మహిళా కేంద్రాల బలోపేతం.

.ఆరోగ్య మహిళా కేంద్రాల్లో మహిళ వైద్యాధికారులు, సిబ్బంది ఉండేలా ప్రత్యేకంగా పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నారు. గర్భిణీలు, బాలింతలు, మహిళల ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక శ్రద్ధతో సేవలు అందించేలా మార్గదర్శకాలు రూపొందించారు. అవసరమైన ఔషధాలు, పరికరాలు అందుబాటులో ఉండేలా కూడా చర్యలు తీసుకుంటున్నారు.

## సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ

..ప్రతిరోజూ మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విజిటింగ్ అవర్స్ అమలు చేస్తూ, సిబ్బంది నేరుగా తనను సంప్రదించే అవకాశాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రత్యేకంగా అవకాశం కల్పించారు. అదనంగా, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌లైన్ లేదా గ్రీవెన్స్ మెకానిజం ఏర్పాటు చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి.

ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం..ఈ చర్యలన్నింటి వెనుక ప్రధాన ఉద్దేశ్యం ప్రజలకు సమయానుకూలంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించడం. గ్రామీణ ప్రాంతాల్లో డాక్టర్లు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను పూర్తిగా నివారించడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు. ప్రభాతవార్త వెలుగులోకి తెచ్చిన అంశాల వల్లే అక్రమాలు బయటపడి, తక్షణ చర్యలు తీసుకునే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. మొత్తానికి, ఈ పరిణామాలు జిల్లాలో వైద్య ఆరోగ్య వ్యవస్థను మరింత పారదర్శకంగా, బాధ్యతాయుతంగా మార్చే దిశగా కీలక అడుగుగా మారాయి. రాబోయే రోజుల్లో ఈ చర్యల ఫలితాలు ప్రజలకు ప్రత్యక్షంగా కనిపించే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# యాసంగి2025 రైతు భరోసా

**జజిల్లాలో 2.33 లక్షల రైతులకు రూ.116.21 కోట్లు.. మండలాల వారీగా ప్రతి రైతుకు 6 వేల చొప్పున నిధుల పంపిణీ పూర్తి**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**
:యాసంగి2025 సీజన్‌లో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద జిల్లాలో నిధుల జమ ప్రక్రియ కొనసాగుతుంది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ (డీబీటీ) విధానం ద్వారా మొత్తం 2,33,964 మంది రైతుల ఖాతాల్లో రూ.116,21,64,917 నేరుగా జమ చేయడం జరిగింది. సాగు ఖర్చులకు ముందస్తు సాయం అందించడంలో ఈ పథకం కీలకంగా మారింది. మండలాల వారీగా గణాంకాలను పరిశీలిస్తే, రైతుల సంఖ్యతో పాటు నిధుల పరంగా కూడా కొన్ని మండలాలు ముందంజలో నిలిచాయి. ముఖ్యంగా వలిగొండ మండలం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచి, 23,635 మంది రైతులకు రూ.12,04,16,198 జమ అయ్యాయి. దీనితో ఆ మండలం రైతు భరోసా లబ్ధిలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఇక నారాయణపూర్ మండలంలో 17,209 మంది రైతులకు రూ.8,61,83,237, రామన్నపేట మండలంలో 16,610 మందికి రూ.8,39,34,816, భువనగిరి మండలంలో 16,968 మందికి రూ.8,25,79,262 జమ కావడం గమనార్హం. ఈ నాలుగు మండలాలు జిల్లాలో అత్యధిక లబ్ధిదారులుకలిగినమండలాలుగా నిలిచాయి. ఇతర ప్రధాన మండలాల్లో కూడా గణనీయంగా నిధులు జమయ్యాయి. చౌటుప్పల్ మండలంలో 14,489 మంది రైతులకు రూ.7,16,72,378, గుండాల మండలంలో 13,922 మందికి రూ.7,09,97,275, ..ఆత్మకూర్ (ఎం)లో 13,194 మందికి రూ.6,92,91,334, బి.పోచంపల్లిలో 13,615 మందికి రూ.6,60,92,758 జమయ్యాయి. అలాగే తుర్కపల్లి, రాజపేట్, బొమ్మలరామారం, మోటకొండూరు మండలాల్లో కూడా రూ.5 కోట్లకు పైగా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడం ద్వారా ఈ పథకం విస్తృతంగా అమలైనట్లు తెలుస్తోంది. ఇక తక్కువ లబ్ధిదారులు నమోదైన మండలాల విషయానికి వస్తే, మోత్కూర్లో 10,001 మంది రైతులకు రూ.5,32,78,291, అడ్డగూడూరులో 10,152 మందికి రూ.5,34,84,231, యాదగిరిగుట్టలో 10,553 మందికి రూ.5,18,46,127 చొప్పునజమ అయ్యాయి. ఈ మండలాల్లో సాగు భూమి విస్తీర్ణం తక్కువగా ఉండటం లేదా రైతుల సంఖ్య తక్కువగా ఉండటం ఇందుకు కారణంగా భావిస్తున్నారు. జిల్లా స్థాయి గణాంకాలు స్పష్టంగా చెబుతున్నది ఏమిటంటే, రైతుల సంఖ్య ఎక్కువగా ఉన్న మండలాల్లో నిధుల పరిమాణం కూడా అధికంగా ఉంది. రైతు భరోసా పథకం ద్వారా ప్రతి రైతుకు సమానంగా పెట్టుబడి సాయం అందించబడుతున్నందున, లబ్ధిదారుల సంఖ్యే మొత్తాన్ని నిర్ణయించే ప్రధాన ప్రమాణంగా మారింది. డీబీటీ విధానం ద్వారా నిధులు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ కావడం వల్ల పారదర్శకత పెరిగిందని, అవినీతి, మధ్యవర్తిత్వానికి పూర్తిగా చెక్ పడిందని అధికారులు వెల్లడించారు. మొత్తంగా చూస్తే, యాసంగి2025 సీజన్‌లో రైతు భరోసా పథకం జిల్లాలో విస్తృతంగా అమలై, లక్షలాది రైతులకు నేరుగా లబ్ధి చేకూర్చింది. రైతు సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది

# పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా

**ఆత్మకూరు, మార్చి 28: ప్రభాతవార్త :**



జిల్లాలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ సరళిని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించిన కలెక్టర్, తాగునీరు, ప్రథమ చికిత్స కేంద్రం, ఇతర మౌలిక వసతులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని సూచించారు. పరీక్ష పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు తరలించాలని, పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లావణ్యతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.